జీవన ఎరువులతో భూమికి జావసత్వాలు

నవతెలంగాణ -ఆలేరు రూరల్

జీవన ఎరువుల వాడకం వల్ల భూమిలో మొక్కలకు లభించని రూపంలో ఉన్న మూలకాలను కరిగించి మొక్కలకు అందజేస్తాయని కొలనుపాక వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ అన్నారు .బుధవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో దొంతిరి శంకర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో బస్వరాన్ని కరిగించే జీవన ఎరువులను తయారు చేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జీవన ఎరువులను నెలకు అందిస్తే జవసత్వాలు పెరిగి మొక్కలకు పోషకాలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు శంకర్ రెడ్డి, మహేందర్, గౌరమ్మ వ్యవసాయ విద్యార్థులు తేజశ్రీ ,రాధమ్మ ,దీపిక ,ధృతి శ్రీ, స్టెప్పి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి రూ.25వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని వెంకటేశ్వర నర్సింగ్‌హోం డాక్టర్ రావూరి శివప్రసాద్ సతీమణి రావూరి రూప జన్మదిన పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని వడ్లమూడి మస్తాన్ కుమారుడి ఇంటర్మీడియట్ చదువు కోసం రూ.25 వేల ఆర్థిక సహాయం చేసి తన ఔదార్యాన్ని ప్రకటించుకుంది.తన గొప్ప మనస్సును తెలియజేసింది.తన జన్మదినం రోజున హంగులు ఆర్భాటాలకు పోకుండా, ఫంక్షన్లకు చేసుకోవడం కాకుండా పేద విద్యార్థికి ఆర్థిక సహాయం చేయడం పట్ల పట్టణంలోని పలువురు ఆమె దాతృత్వాన్ని అభినందించారు. ఒక విద్యార్థిని చదువు కోసం సహాయం చేయడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని రావూరి రూప అన్నారు. గతంలో కూడా వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థికంగా చేయూతను డాక్టర్ శివప్రసాద్ అందించారు.

గృహలక్ష్మీ దరఖాస్తులు మాయం



తహసీల్దార్ కార్యాలయంలో రియల్టర్లకు పెద్దపీట
- సామాన్యుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న కార్యాలయ ఉద్యోగులు
- మళ్లీ దరఖాస్తులు స్వీకరిస్తున్న వైనం

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదవాడికి పక్కా ఇండ్లు ఉండాలనే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకాన్ని అధికారులు నీరు గారుస్తున్నారు.జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న చివ్వెంల మండల తహసీల్దార్ కార్యాలయంలో గృహలక్ష్మీ పథకం దరఖాస్తులు మాయం కావడం పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఆగస్టు 8 నుండి12 వరకు మండలవ్యాప్తంగా గృహలక్ష్మి పథకానికి 2287 దరఖాస్తులు వచ్చాయి.కులాలవారీగా ఎస్సీలు 593,ఎస్టీలు 1053, బీసీలు 529, మైనార్టీస్ 63, వికలాంగులు9,ఇతరులు 36 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ రంగారావు ప్రకటించిన విషయం విధితమే.

ఇబ్బందులు పడుతున్న దరఖాస్తుదారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయంలో మాయమవడం పట్ల దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు నమోదు రిజిస్టర్‌లో పేరు ఉన్నప్పటికీ దరఖాస్తులు ఎలా మాయమవుతాయో అధికారులు సమాధానం చెప్పాలని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. దరఖాస్తులు మాయం కావడంతో గుట్టుచప్పుడు కాకుండా తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది చేసిన పొరపాటును బయటకు తెలియకుండా మళ్ళీ దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్టు సమాచారం..

తహసీల్దార్ కార్యాలయంలో రియల్టర్లకు పెద్దపీట

మండలం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండడం నూతన కలెక్టరేట్ కార్యాలయం మండల పరిధిలో ఉండడం భూముల రేట్లు విపరీతంగా పెరిగాయి.దీంతో అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు పెద్ద పీట వేస్తూ వారికి అనుకూలంగా రికార్డులు మారుస్తూ రూ.లక్షలు గుంజుతున్నట్టు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంగా ఉండడంతో తహసీల్దార్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మర్యాదలు చేస్తూ నిమిషాలలో వారి పనులను చక్కబెడుతున్నారని కార్యాలయానికి వచ్చిన సామాన్య ప్రజలను రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పు కుంటున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.సామాన్యుల పట్ల కార్యాలయ సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ దరఖాస్తులను పోగొట్టిన కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

దరఖాస్తుదారులు అధైర్యపడొద్దు..విచారిస్తా
తహసీల్దార్ -రంగారావు

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు అధైర్యపడొద్దు.దరఖాస్తులు ఎక్కడకు పోవు. వివిధ గ్రామాలలోని దరఖాస్తులలో పొరపాటున ఉండి ఉండవచు.దరఖాస్తులను పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తా.

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు



నవతెలంగాణ -భువనగిరిరూరల్

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, టార్చ్ లైట్,హెల్మెట్ ఇవ్వాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంజిరాల శ్రీనివాస్, వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులకు పాత పద్ధతిలో ప్రాజెక్ట్ లలో పనిచేసే జీఓ 45 ద్వారా ప్రస్తుతం వేతనాలు కేవలం 10 వేల లోపు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. జీవో 60 ప్రకారం స్కిల్డ్ వర్కర్స్ కి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళలో విధులు నిర్వహిస్తూ అనాజిపురం , బొమ్మలరామారంలలో పాము కాటుకు గురై చావు అంచుదాక వెళ్ళి వచ్చారని ఈ పరిస్థితిలలో ప్రతి ఒక్కరికి టార్చ్ లైట్,హెల్మెట్ ఇవ్వాలని, ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ,కార్మికులకు 8 గంటల పని అమలు చేయాలని,20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం,తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐ టి యు) జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేశం, ఉపాధ్యక్షులు బాలరాజ్, కుమారస్వామి, నాయకులు యం ప్రసాద్ ,రమేష్ ,కృష్ణ , సంపత్ కుమార్,మహేష్ , యాదగిరి, కర్ణకార్, అశోక్, ప్రదీప్,మహేందర్,రవి,సత్యనారాయణ, ప్రశాంత్,ఎస్ జంగయ్య,సురేష్లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! బండారు ఉప్పలయ్య తండ్రి లేట్ బండారు నర్సయ్య,వయస్సు:61 సం॥లు, వృత్తి: ఫోర్‌మెన్, నివాసం: పైల్‌వాన్ పురం గ్రామం, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా.బండారి ఉప్పలయ్య గారి పేరు ఆధార్ కార్డు నెం.5111 8851 0474 ప్రకారం బండారి ఉప్పలయ్య, పాన్‌కార్డు నెం. BURPB1690P ప్రకారం బండారి ఉప్పలయ్య మరియు ఎలక్షన్ ఓటరు ఐ.డి.కార్డు నెం.3832868 ప్రకారం బండారి ఉప్పలయ్యగా నమోదయినది. కాని పాస్‌పోర్టులో ఉప్పలే నర్సయ్య యెర్ర అని తప్పుడు పేరుగా నమోదయినది. కావున బండారి ఉప్పలయ్య గారి పేరును పాస్ పోర్టులో కూడా బండారి ఉప్పలయ్యగా నమోదు చేయగలరు. అని కోరుచున్నాము.

ఇట్లు
చేగూరి అయిలయ్య
అడ్వకేట్, భువనగిరి,
యాదాద్రి భువనగిరి జిల్లా.
సెల్:9542471441.

బరాబర్ పోటీలో ఉంటా...

- వారం, పది రోజుల్లో రాజకీయ భవిష్యత్తు ప్రకటన
- బీఆర్ఎస్‌కు రాజీనామా..
- ప్రజల నిర్ణయమే తనకు శిరోధార్యం
- నమ్మకాన్ని ఓడించారు కానీ ప్రజలలో ఓడించలేరు
- ఆత్మీయ సమావేశంలో వేముల వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

రానున్న ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో బరాబర్ పోటీలో ఉంటానని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో నకిరేకల్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ, పీడన నుండి పుట్టి సమానత్వంతో కొట్లాడి గాయపడ్డ మనిషిగా మాట్లాడుతున్న.. ఎగిసి పడ్డ దుఃఖాన్ని గుండెల్లో దాసి పెట్టుకొని మాట్లాడుతున్నా.. 'ఇది నా ఒక్కని బాధ కాదు... బీఆర్ఎస్ జెండాను పట్టిన ప్రతీ ఒక్కరి బాధ'.. అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో అనేక పనులు చేశానన్నారు. వాస్తవాలను నాయకత్వం చూడకపోతదా అని నాలుగేళ్ల ఓపిక పట్టానని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్టేడియంలో పెద్ద పదవి ఇస్తానన్నప్పటి నుండి నేటి వరకు ఎంతో ఇబ్బంది గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఈ నియోజకవర్గంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తాను బతికున్నంత కాలం ప్రజల కోసమే మాట్లాడుతానన్నారు. సేవ చేయడం కోసమే రాజకీయాలకు వచ్చానని, ఆలోచన ఎక్కువ ఉండాలి ఆవేశం తక్కువ ఉండాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గ ప్రజల సేవ కోసమే ఎమ్మెల్యేగా నిలబడతానన్నారు. 'నాకు ప్రజలే బాసులని మన గెలుపే దానికి పరిష్కారం అన్నారు. 'నేను మీ మనిషిని నన్ను సాదుకుంటారా.. సంపుకుంటారా.. నిర్ణయం మీదేనని' పేర్కొన్నారు. పైసల కోసం తాను ఎన్నడూ అమ్ముడుపోలేదన్నారు. ఈరోజు నుండి బీఆర్ఎస్ పార్టీని వదిలేస్తున్నానని, తపరే ఎవరు హైకమాండ్ లేరు ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలన్నారు. 'మీ అభీష్టం మేరకే నిర్ణయం తీసుకొని త్వరలో రాజకీయ నిర్ణయం తీసుకుంటానని' పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీసీఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ పూజర్ల శంబయ్య తో పాటు దాదాపుగా 90 మంది ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పిఎసిఎస్ డైరెక్టరలు, కౌన్సిలర్లు, వార్డ్ సభ్యులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు పెద్ద ఎత్తున మూకుమ్మడిగా రాజీనామా చేశారు.



ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యతినిస్తున్న సీఎం కేసీఆర్

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ- వలిగొండరూరల్

ఉద్యమ కారులకు సీఎం కేసీఆర్ తగిన ప్రాధాన్యతనిస్తున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో వలిగొండ- రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా మండలంలోని సుంకి శాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి, వైస్ చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నాడని, పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని తెలిపారు. అంతే కాకుండా రైతులకు రుణమాఫీ చేసి రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, వలిగొండ ఎంపీపీనూతి రమేష్ రాజ్, రామన్నపేట ఎంపీపీ జ్యోతి బలరాం, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాతారాజు ఉమా బాల నరసింహ, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పడమటి మమత, మాజీ మార్కెట్ చైర్మెన్ కోనపురి కవిత, మద్దెల మంజుల, నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, గుడూరు శివశాంత్ రెడ్డి, వలిగొండ రామన్నపేట గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చకపోతే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధం

- విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్‌లో అసమ్మతి నేతలు

నవతెలంగాణ-కోదాడరూరల్



కోదాడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చకపోతే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఆ పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని పెరిక భవన్‌లో వారు నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు,సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు.నాలుగున్నరేండ్లుగా నియోజకవర్గంలో అనేక రకాల దందాలు నిర్వహిస్తూ అటు ప్రజలను, ఇటు ప్రజాప్రతినిధులను, సొంత పార్టీ నాయకులను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్న స్థానిక ఎమ్మెల్యేను మళ్లీ అభ్యర్థిగా ప్రకటించడాన్ని ప్రజలు విశ్వసించడం లేదన్నారు.ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై పునర్‌పరిశీలించి, ప్రజామోదయోగ్యమైన అభ్యర్థిని ప్రకటించాలని కోరారు. లేనిపక్షంలో తమ పదవులకు రాజీనామాలు చేయడానికి సిద్ధమని హెచ్చరించారు.ఈ సమావేశంలో మోతె ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి, మోతె జెడ్పీటీసీ పుల్లారావు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, అనంతగిరి జెడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ గుండపునేని పద్మనాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీలరాజు, పెండెం వెంకటేశ్వర్లు,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు రాయపూడి వెంకటనారాయణ, నాగిరెడ్డి లింగారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు, మైనంపాటి గురువారెడ్డి, మోతె మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మద్ది పద్మ వెంకటరెడ్డి ఎంపీటీసీ జరిపోతులగూడెం, నూకల యుగంధర్‌రెడ్డి సర్పంచి కర్మాయగూడెం, చిలుకూరు మాజీ జెడ్పీటీసీపుల్లూరి అచ్చయ్య, కోదాడ మాజీ ఎంపీపీ పిడమర్తి రమేశ్‌బాబు, చిలుకూరు మాజీ ఎంపీపీ టి.రామయ్య, కోదాడ పీఏసీఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య, రెడ్లకుంట మాజీ ఎంపీటీసీ పిడమర్తి బ్రహ్మం, నడిగూడెం మాజీ మండల అధ్యక్షులు అనంతల మహేష్‌గౌడ్, చిలుకూరు మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ ప్రభాకర్, మునగాల మాజీ మండల అధ్యక్షులు తుపాకుల భాస్కర్,నారాయణ గూడెం మాజీ సర్పంచ్ రామినేని సత్యనారాయణ, బూర అంజనేయులు, వేనేపల్లి సత్య నారాయణ ,గుండపునేని కొండలరావు, రాయి రవి , గుండు విజయ రామారావు, గుండు సతీష్,దున్న ప్రవీణ్, యుగంధర్ శేషన్న యువసేన నాయకులు కాసాని శివ ,అప్పిరెడ్డి పాల్గొన్నారు.

INTHE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE,YADADRI-BHUVANAGIR, AT BHONGIR
IANO. 210 OF 2022
IN
O.S.NO.124 OF 2019

Between:
Cheera Anusha and another .....Petitioners/Plaintiffs
AND
Gorige Pentaiah and others ...Respondents / Defendant No.1 to 18 & Proposed Defendant No19 to 41,42 & 43 to 45.

NOTICE

To
43. Kakalla Ilaiah, S/o. Late Balaiah, R/o.H.No.1-13, Kalwapally Village, Rajapet Mandal, Yadadri-Bhongir.
44. Kakalla Kumar, S/o. K. Ailaiah, R/o.H.No.1-73, Kalwapally Village, Rajapet Mandal, Yadadri-Bhongir.
45. Shaik Akber, S/o. Shaik Siddeeq, R/o. Flat No.201, Agrasen Apartment, Road No.3, Sai Saptagiri Colony, LB Nagar, Hayath nagar, Mansoorabad, KV Ranga ReddyDistrict.

That in the above case, the petitioners/plaintiffs filed the petition the to implead the respondent/ proposed defendant no.43 to 45 and the said case is posted on 01-09-2023 at 10.30AM before the above said court for your presence and in case you the addressee herein fail to attend before the above said court in the above said case at 10.30AM on 01-09-2023, the matter will be decided exparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE,YADADRI-BHUVANAGIRI, AT BHONGIR.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు సూర్యాపేటలో
ఓ.యస్.నెం.78/2016

మధ్య:
కందిబండ ఉమామహేశ్వర్‌రావు ....వాది
మరియు
బెల్లి నర్సయ్య & 2 Others ....ప్రతివాదులు

D2. బెల్లి తేజ తండ్రి:నర్సయ్య,వయస్సు:35 సం॥, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం
D3. బెల్లి స్వాతి భర్త:తేజ,వయస్సు:33 సం॥ ,వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం
Both are Residing at R/o.H.No. 1-8-64/18/1/B1,Church Compound, Suryapet town and District.

పై దావాలో మిమ్ములను ప్రతివాదులు D2 & D3 గా చేర్చడం అయినది.కావున పై దావాలో ఎన్నిసార్లు సమన్లు పంపినా మీకు ముట్టక తిరిగి వాపసు వచ్చుచున్నవి. కావున పై దావా తేది 05.09.2023న మీ హాజరు నిమిత్తం ఉన్నది.కావున మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై వాయిదాకు పై కోర్టులో హాజరుకాగలరు. లేనిచో మీకు పరోక్షముగా కేసు తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
రాచకొండ యాదగిరి
న్యాయవాది,సూర్యాపేట.
సెల్: 9948884155.
తేది:24.08.2023.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Boddula Upendra, W/o.Dhanamurthy, R/o. Yathavakilla Village of Mattam pally Mandal** is proposing to mortgage his/her owned schedule property in favour of Shriram Finance Ltd., Huzurnagar Branch towards collateral security for obtaining loan. If anybody has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearing door No. 1-93 (Assessment No.94) to an extent of 213 Sq.Yards having RCC Plinth Area 900 Sft and A.C. Sheet Plinth Area 68 Sft situated at Yathavakilla Grampanchayat, Mattampally Mandal, Suryapet District and bounded by :-
North : House of Boddula Venkanna **South :** Vacant place of Jala Biksham
East : Grampanchayat Bazar
West : Grampanchayat Bazar.

M. ESHWAR KUMAR
Advocate & Notary
H.No.3-1-72,MRO Office Road,
Suryapet Dist.
Cell:9848198660.

IN THE COURT OF THE HON'BLE ADDL.,SENIOR CIVIL JUDGE AT BHONGIR
I.A.NO.31 OF 2015
IN
O.S. NO. 3 OF 2015

Between:
Lellepati Chandra Reddy (died) his LR's ....Petitioners/Plaintiffs
AND
Lellepati Venkat Reddy and others ....Respondents/Defendants

To
(R-2) Lellapati Bhagyamma, W/o. Late Yadagiri Reddy, Age: 70 years, Occ: Agriculture,
(R-3) Lellapati Venkatamma, W/o. Sampath Reddy, D/O. Late Yadagiri Reddy, Age 40 years, Occ: Agriculture,
(R-5) Lellapati Sudhakar Reddy, S/o. Somi Reddy, Age: 50 years, Occ: Agriculture,
(R-6) Lellapati Dharma Reddy, S/o. Late Raji Reddy, Age: 75 years, Occ: Agriculture,
(R-7) Lellapati Narsi Reddy, S/o. Late Raji Reddy, Age: 68 years, Occ: Agriculture,
(R-8) Lellapati Kista Reddy, S/o. Late Raji Reddy, Age: 50 years, Occ: Agriculture,
(R-9) Lellapati Narsi Reddy, S/o. Late Yadagiri Reddy, Age: 68 years, Occ: Agriculture,
(R-11) Guntti Krishna, S/o. Narsaiah, aged about 35 years, Occ: Agriculture,
(R-13) Guntti Pandu, S/o. Ramaiah, aged about 30 years, Occ: Agriculture,

NOTICE

Please take notices that the above named petitioners/plaintiffs are filed the above I.A. and suit against you and others as proposed respondents/defendants No. 13, 15, 16 and 22 in the said suit and filed for declaration and recovery of possession in respect of land in the Sy.No. 431, 468, 471, 472, 435, 436, 432, 456, and 473 total admg Ac44-15 gts is situated at Challur Village, Rajapet Mandal, Yadadri Bhuvanagiri district and the above said I.A.No.31/2015 and the case is posted to 28-08-2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 28-08-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

//BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate,Bhongir,
Cell: 98480 26024
Tel: (08685) 243400.
Place: Bhongir,
Date: 23-08-2023.

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE,YADADRI- BHUVANAGIRI, AT BHONGIR
I.A.NO. 296 OF 2021
IN
O.S.NO.124 OF 2019

Between:
Cheera Anusha and another .... Petitioners/Plaintiffs.
AND
Gorige Pentaiah and others ...Respondents/Defendant No.1 to 18 &Proposed Defendant 0.19 to 41

NOTICE

To,
19. Lingabattini Malyadri, S/o. Linga battini Subbaiah, R/o. H.N0.2-24/ 05/13/16/8, Laxminarayana Colony, Ramanthapur, Hyderabad.
20. K. Srinivas, S/o. K. Narsimha, R/0. H.N0.2-9-180/106/A, Bharath Nagar, Uppal Mandal, Medchal-Malkajgiri District.
21. Kadavergu Bhagyalaxmi, W/o. K.Srinivas, R/0. H.No.1-9-18/A/3, Rama nagar XRoads, Hyderabad.
22. Kukunuri Satyavani, W/o. K. Rama krishna, R/o. H.No.2-2-110/1, Vijayapuri Colony, Uppal Mandal, Medchal-Malkajgiri District.
23. Kurva Ramesh, S/o. K. Beera iah,R/o. H.No.1-85, Quthbu llapur, Medchal-Malkajgiri District-501 201.
24. Mekala Vijay Pall, S/o. Mekala Ramanjaneyulu, R/o. H.No.4-2-129/131, Near RPRoad, Old Bhoi guda, Secunderabad.
25. Kasha Hemalatha, W/o. K. Laxmana Chary, R/o. H.N0.3-16-97/18, Venkat Reddy Nagar, Rama nthapur, Hyderabad.
26. Nagadasari Siddamma, W/o. N. Obulaiah, R/o. H.No.3-16-99/2/2, Ramanthapur,Hyderabad.
27. Gajula Sunil Kumar, S/o. G. Mallaiah, R/0. H.No.1-8-702/22, 28, Padma Colony, Nallakunta, Hydera bad-500 044.
28. N. Vittal, S/o. Late N. Narsimha, R/o. H.No.1-10, Nemaragomula Vill age& Bibinagar Mandal, Yadadri-Bhongir District-508126.
29. Cheemarla Pushpalatha, W/o. C. Janardhan Reddy, R/o. H.N0.2-3-677/2, Sai Nagar Colony, Road No.3/8, Nagole, Uppal Mandal, Medchal-Malkajgiri District.
30. peram Eeshwaramma, W/o. N. Srinu, R/o. SC Colony, Old Singara yakonda, Prakasham District-523 101.
31. D. Ravinder, S/o.D. Narsimha ,R/o.H.No. 30/5, Balaji Nagar, Street No.2, Peerzadiguda Village and Municipality, Medipally Mandal, Medchal-Malkajgiri District.
32. S. Archana, W/o. mallikarjun, R/o. H.No. MIG-623, Phase-1&2, Opp: Community Hall, KPHB Colo ny, Kukatpally, Hyderabad - 500072.
33. Salma, W/o. Md. Zaheeruddin, R/o. H.N0.3-16-12/1, Nehru Nagar, Ramanthapur,Uppal Mandal, Med chal-Malkajgiri District.
34. N. vittal, S/o. late Narsimha, R/0. H.N0.1-10, Nemaragomula Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District-508 126.
35. Janaparam Venkateshwarlu, S/o.Janaparam Venkata Swamy, R/o. H.No.3-6-55/1/10, Indira Naga r, Ramanthapur Village, Uppal Man dal, Medchal-Malkajgiri District.
36. Tirumal Kumar Pandey, S/o. Divakar Pandey, R/o. H.N0.8-6/6/2, Road No.9, Hemanagar, Boduppal Village, Medipally Mandal, Med chal-Malkajgiri District.
37. Mekala Ranjith Kumar, S/o. Mekala Ramanjaneyulu, R/o. H.No.4-2-129/131, SikhBand Lane, Subash Road, Near Mahankali Temple, Old Bhoiguda, Secunderabad.
38. Kurva Gopal, S/o. K. Beeraiah, R/o. H.N0.1-85, Quthbullapur, Medchal-Malkajgiri District-501 201.
39. Jetta Ajay Kumar, S/o. Late J. Hanumanth Rao,
40. Jetta Sirisha, W/o. J. Ajay Kumar,
Both are R/o. H.No.2-2-157, Main Road, Uppal Mandal, Medchal-Malkajgiri District.
41. Beerla Shashank, S/o. B. Siddaiah, R/o. H.No.8-111, New Sai Nagar, Uppal Bus Depot, Peerzadiguda Village, Medipally Mandal, Medchal-Malkajgiri District.

That in the above case, the petitioners/ plaintiffs filed the petition the to implead the respondent/ proposed defendant no.19 to 41 and the said case is posted on 01-09-2023 at 10.30AM before the above said court for your presence and in case you the addressee herein fail to attend before the above said court in the above said case at 10.30AM on 01-09-2023, the matter will be decided exparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE,YADADRI-BHUVANAGIRI, AT BHONGIR

చిరుమర్తిని అధిక మెజారిటీతో గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని గోరింకలపల్లి గ్రామంలో వార్డుస్థాయి బూత్ కమిటీల నియామకం అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, నాయకులు నిమ్మడపాక వెంకన్న, రాచకొండ వెంకన్న, సిలి వేరు ప్రభాకర్, చెట్టుపల్లి జానయ్య పాల్గొన్నారు.

యాదవ విద్యావంతుల వేదిక అసెంబ్లీ ఇన్‌చార్జిగా వెంకటేష్



నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ జిల్లా యాదవ విద్యావంతుల వేదిక దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్‌గా నేతాల వెంకటేష్ యాదవును బుధవారం జిల్లా అధ్యక్షులు ఈరటి బాలరాజుయాదవ్‌ను నియమించారు. యాదవుల ఐక్యతకు, విద్యావంతులను ఏకతాటిపై తీసుకువచ్చి, యాదవుల అభివృద్ధికి కృషి చేస్తానని వెంకటేష్ అన్నారు. ఎన్నికలకు సహకరించిన నక్క వెంకటేష్ యాదవ్, ఎల్వి యాదవ్, బాలరాజు, కు కృతజ్ఞతలు తెలిపారు.

పత్తి, వరితో..సరి..

- కూరగాయల సాగు లేదు .. ధరల అదుపు జరిగేదెలా..?
- సమగ్ర వ్యవసాయంపై ఏది ప్రోత్సాహం ?
- కోతుల బెడ ద తో రైతులకు తిప్పలు
- ఆన్‌లైన్ సేవలకు పరిమితమైన ఏఈఓలు
- రైతు అవగాహన సమావేశాల జా డే లేదు
- ఉన్నత అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే
- సమగ్ర వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం
- మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం. వ్యవసాయా రంగంలో దేశంలోనే ఆదర్శంగా ఉంటూ అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చాలన్న లక్ష్యం గొప్పది. దీనికి అనుగుణంగానే రైతులకు పంట పెట్టుబడిగా రైతుబంధు, రైతులకు ఆత్మవిశ్వాసం కలిగించేందుకు రైతు బీమా పథకాలను అమలు చేస్తుంది. 30 లక్షల రూపాయల తో రైతు వేదిక నిర్మాణం చేపట్టారు. రైతులకు కావలసిన నాణ్యమైన విద్యు త్ ఉచితంగా అందిస్తున్నారు. ఇది ఇలా ఉంటే వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు, జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం, రైతు సమన్వయ సమితి కమిటీల అలసత్వంతో రైతులు సమగ్ర వ్యవసాయం చేయాల్సి ఉండగా కేవలం పత్తి, వరి సాగు చేస్తున్నారు. కంటి తుడుపు చర్యగా కూరగాయల సాగు, నామ మాత్రంగా పండ్ల తోటల సాగు చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యం ఘనమైనప్పటికీ రైతుల ను , ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించడంలో కూరగాయలు అంతర పంటలు సాగు చేయించడంతో విపలం కావడంతో నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు పెరిగి నటింట్లో ధరల మంట రగులు కుంటుది

మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలో ఐదు క్లస్టర్ల రైతు వేదికల పరిధిలో 16928 మంది రైతులు 46145 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. అందులో పత్తి 26088 ఎకరాలు కాగా వరి 190 88 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వరి, పత్తి పంట సాగు 45176 ఎకరాల్లో సాగు చేస్తూ కేవలం పత్తి వరితో నే సరిపెట్టుకున్నారు. 99 శాతం కేవలం వరి పత్తి పంటలతోనే సాగు అవుతుంది. సాధారణంగా వర్షాధార తేలిక నేలల్లో జొన్న, మొక్కజొన్న ,ఆముదం, వేరుశనగ, పొద్దుతిరుగుడు, పత్తి, కంది, పేసరా సజ్జ, పైర్లు సాగు చేస్తారు కానీ వీటికి భిన్నంగా పత్తి ,వరితోనే సరిపెట్టుకోవడం ఆందోళనకరం.

కూరగాయల సాగు లేదు .. ధరల అదుపు జరిగేదెలా. మరి?

వర్షాధార తేలిక నెలలో జొన్న, కంది ఆయకట్టు ప్రాంతాల్లో వరి ,మొక్కజొన్న వేరుశనగ తో పాటు అంతర్గత పంటలుగా కూరగాయలు సాగు చేసుకోవచ్చు. తద్వారా కూరగాయలు ఉత్పత్తి పెరిగి మార్కెట్లో. ధరలు తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం మండలంలో ఎర్ర పప్పు 300 ఎకరాల్లో సాగు అవుతుంది. 375 ఎకరాల్లో నిమ్మ, 49 ఎకరాల్లో మామిడి, 80 ఎకరాల్లో బత్తాయి, ఐదు ఎకరాల్లో బొప్పాయి, జామ 15 ఎకరాల్లో, దానిమ్మ, 40 ఎకరాల్లో , నాలుగు ఎకరాల్లో దోసకాయ, నాలుగు ఎకరాల్లో బెండకాయ, రెండు ఎకరాల్లో వంకాయ, 5 ఎకరాల్లో టమాటా, నాలుగు ఎకరాల్లో బీరకాయ, రెండు ఎకరాల్లో మిర్చి, యుకాలిప్టస్ 8 ఎకరాల్లో, జొన్నలు ఏడు ఎకరాల్లో మల్బరీ తోటలు నాలుగు ఎకరాలలో సాగు చేస్తున్నారు., కూరగాయలు సాగు నామమాత్రపు ఉండడంతో ఉత్పత్తి తగ్గి సామాన్యులకు ధరల ఘాతం ఏర్పడుతుంది.



సమగ్ర వ్యవసాయంపై ఏది ప్రోత్సాహం ?

చిన్న, సన్న కారు రైతులు పంటలతో పాటు , పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పట్టుపురుగులు, పెంపకం వ్యవసాయాన్ని అనుబంధ రంగాలతో కలిపి చేయడాన్ని సమగ్ర వ్యవసాయం అంటారు. రైతులకు ఉన్న భూములు 70-80 శాతం భూమిలో ఆహార పంటలు మిగతా అనుబంధ రంగాలకు ఎంచుకునే విధంగా వ్యవసాయ రంగ నిపుణులు అధికారులు, రైతులకు ప్రోత్సహించాల్సి ఉంది. ప్రభుత్వాల నుంచి అనుబంధ రంగాలకు సబ్సిడీపై కొనుగోలు చేసుకునే విధంగా ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు అటువైపు ఆలోచన కూడా చేయడం లేదని రైతు నిపుణులు వాపోతున్నారు.



సమగ్ర వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం

మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరి ప్రసాద్

రైతులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతోపాటు, నూతన వంగడాలు వ్యవసాయ విధానం, సమగ్ర వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం. సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ పనిముట్లు వినియోగించడం తక్కువ పెట్టుబడి తో ఎక్కువ రాబడి పొందడం పట్ల రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.




కోతుల బెడదతో కూరగాయలు పండించలేకపోతున్నాం

బొడ్డుపల్లి నరేష్, సన్న కారు రైతు అక్కేనపల్లి

తనకున్న 5 ఎకరాల్లో పత్తి, వరి తోపాటు. అనుబంధ పంటలుగా కూరగాయలు సాగు చేసేవాళ్లం. కోతుల బెడద విపరీతంగా ఉండడంవల్ల పత్తి ,వరితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కూరగాయల సాగు, ఇతర పంటలు వేసుకున్నప్పుడు ఇంట్లో నిత్యవసర సరుకుల కొనుగోలు తక్కువగా ఉండేదని పేర్కొంటున్నారు. కోతుల బెడదను నివారిస్తే అనుబంధ పంటలు సాగు చేసుకోవడానికి వీలవుతుందన్నారు.

కోతుల బెడదతో రైతులకు తిప్పలు

సమాజంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడిన వారే వ్యవసారంగానికి ప్రధానంగా కోతుల బెడద ముప్పు తిప్పలు పెడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి, వరి తోపాటు అనుబంధ పంటలను కూరగాయల సాగు చేసుకోకుండా కోతులు అడ్డు పడుతున్నాయని వేసిన పంటలను ధ్వంసం చేస్తున్నాయని పేర్కొంటున్నారు. అటవీశాఖ అధికారులు రైతుల విన్నపంతో కోతులను కట్టడి చేసేందుకు బంధించి, ఒక ప్రాంతం కోతులను మరో ప్రాంతంలో వదిలేస్తున్నారని, తద్వారా వందల సంఖ్యలో కోతులు గుంపులు గుంపులుగా ఒకేసారి రావడం ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయనీ రైతులు పేర్కొంటున్నారు.



ఆన్‌లైన్ సేవలకు పరిమితమైన ఏఈఓలు

వ్యవసాయ రంగానికి బలోపేతం చేయడానికి ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారి ఏ ఈ ఓ లను ప్రభుత్వం నియమించింది. రైతులకు వ్యవసాయ రంగంపై అవగాహన కల్పించడం వారికి కావలసిన విత్తనాలు ఎరువులు, ప్రభుత్వ పథకాల సహకారం ,పంట నమోదు, పంటల కొనుగోలులో గుర్తించి సహకారం అందించడం తోపాటు 51 రకాల బాధ్యతలను నిర్వహించాల్సి ఉంది. ఏ ఈ ఓ ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టర్ గా గుర్తించి రైతువేదికలను 30 లక్షల రూపాయలతో నిర్మించింది. అందులో ఏఈఓ కార్యాలయం, రైతు సమన్వయ సమితి అధ్యక్షునికి కార్యాలయం, రైతుల సమావేశం కావడానికి సమావేశం మందిరం తో పాటు అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది. కానీ జిల్లాలో ఉన్న 140 క్లస్టర్ వేదికలలో సరైన సౌకర్యాలు లేవని తాము ఆ కార్యాలయంలో విధులు నిర్వహించలేమని, కేవలం ఆన్లైన్ లో హాజరు నమోదు చేసుకొని , వెళ్లిపోవడం, రైతుబంధు, రైతు బీమా, పంటల నమోదు, లను ఆన్లైన్లో నమోదు చేస్తూ, పంటల కొనుగోలులో పంటల నాణ్యతను గుర్తిస్తూ, ఆన్లైన్ సేవలకు పరిమితం అవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూసార పరీక్షలు నిర్వహించడం, క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి, సలహాలు సూచనలు ఇవ్వడంలో ఏ ఈ ఓ లపాత్ర అంతంత మాత్రమేనని రైతులు వాపుతున్నారు.

రైతు అవగాహన సమావేశాల జా డే లేదు ..

రైతులు సమగ్ర వ్యవసాయం చేసే దిశగా రైతులను ప్రోత్సహించి ప్రతి 15 రోజులకు ఒకసారి వ్యవసాయ అధికారులు , రైతు సమన్వయ సమితి సభ్యులతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉండగా, రైతు అవగాహన సదస్సు ల జాడ లేకుండా పోయింది. సమావేశాలు నిర్వహించినప్పటికీ రైతుల హాజరు శాతం అంతంత మాత్రమే ఉండడంతో అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సమావేశం జరిగే విధంగా చూడాల్సిన ఉన్నత అధికారులు అవి ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

ఉన్నత అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే...

ప్రసారంలో వ్యవసాయ రంగంలో నిత్యం జరుగుతున్న మార్పులు ,ఆధునికత అంశాలపై క్షేత్రస్థాయికి రైతులకు అవగాహన కల్పించడంలో ఉన్నత అధికారుల పాత్ర ఉండడం లేదని రైతు విశ్లేషకులు వాపోతున్నారు. మార్కెట్లో కుప్పలు తెప్పలుగా వస్తున్న కంపెనీలతో, రైతులు ఉక్కిరి బిక్కిరి, అవుతూ వ్యాపార వర్గాలు సూచించిన వంగడాలు, ఎరువుల వాడకం, చేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు.



ఎన్నికల వ్యయంపై ప్రత్యేక సమావేశం

- సున్నిత ప్రాంతాలను గుర్తించేందుకు ఇంటలిజెన్స్ కమిటీ
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాబోవు ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల వ్యయం అధికంగా జరిగే అవకాశం ఉన్న సున్నిత ప్రాంతాలను గుర్తించేందుకు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి చర్చించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఎస్పీ, ఇన్ కం టాక్స్, ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ, ఎల్‌డీయం ఇతర అధికారులతో గత రెండు ఎన్నికల్లో, ఎన్నికల ముందు డబ్బు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ, స్వాధీనం ఉచితాలు, ఎక్కువ మొత్తంలో బ్యాంక్‌ల ద్వారా ఆన్‌లైన్, డిజిటల్ చెల్లింపులు ఎన్నికల వ్యయం అంశాలపై ఎన్నికల కమిషన్ సూచించిన స్టాండర్డ్స్ ఆపరేషన్ ప్రక్రియననుసరించి రానున్న ఎన్నికలలో తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్పీ అపూర్వరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎక్సైజ్ సూపరిటెండెంట్ సంతోష్, ఎల్‌డీఎం శ్రామిక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

మహిళా సర్పంచులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

మహిళలు తమ ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకోవాల్సిన అవశ్యకత ఉందని, తద్వారా రక్తహీనత సమస్యను నివారించగలరని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో యూనిసెఫ్, టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టి 135) ఆధ్వర్యంలో మహిళా సర్పంచ్‌లు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్‌లు, మెడికల్ ఆఫీసర్‌లకు అనిమియా, బాల్యవివాహాల నివారణపై సామాజిక వ్యక్తిగత మార్పు అంశంపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు, కౌమార దశ బాలికల్లో రక్తహీనత పై మహిళ సర్పంచ్‌లు ప్రత్యేక దృష్టి వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనిమియా వ్యాధి వలన కలిగే నష్టాలపై ప్రతి ఒక్కరూ చర్చించాల్సిన ఆవశ్యకత ఉందని, దీనిని అదిగమించే అంశాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. బాల్య వివాహాలను జిల్లాలో పూర్తిస్థాయిలో అరికట్టాలని సర్పంచ్‌లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజక వర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాల్లో ఖరీదైన ఆరోగ్య పరిక్షలు ఉచితంగా చేస్తున్నట్లు వివరించారు. యూనిసెఫ్ అధికారి బివి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళల్లో 12 శాతంకు మించి హిమోగ్లోబిన్ ఉండాలనే లక్ష్యంతో రైజ్ ఎబో 12శాతం అనే నినాదంతో అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి 10 మందిలో 6గురు రక్తహీనత వ్యాధితో బాధపడు తున్నరని, నివారణ మార్గాలపై విస్తృత చర్చ జరగాలని ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా విద్యాధికారి బిక్ష పతి, టాటా ఇన్సి ట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సంస్థ కో అర్డి నేటర్ లు విద్యు లత,పి. కృష్ణ ,బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింత కృష్ణ ,వివిధ గ్రామాల సర్పంచ్ లు డిఆర్డి ఓ, వైద్య శాఖ,కెజిబివి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడు బరిలో వామపక్ష పార్టీల అభ్యర్థి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



వామపక్ష పార్టీల అభ్యర్థి మునుగోడు బరిలో ఉంటారని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఓడించడమే తమ ప్రధాన లక్షమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) చండూరు మండల కమిటీ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ మునుగోడు బరిలో వామపక్ష పార్టీలు పోటీ చేస్తాయన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించడం కోసం బిఆర్ఎస్ ను కలిశామని, బిజెపికి వ్యతిరేకంగాపనిచేసే పార్టీలు ఏకంగా ఉండాలనేది తమ నిర్ణయమని వారు అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమకు పొత్తుపై స్పష్టత ఇవ్వకుండా, నేరుగాఅభ్యర్థులను ప్రకటించడం సమంజసం కాదని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మునుగోడులో ఎలా గెలుస్తుందో,తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఏరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- మెరుపు సమ్మెలో మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ మున్సిపాలిటీలో కార్మికులకు ఇవ్వాల్సిన 11వ పి.ఆర్.సి ఏరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మెరుపు సమ్మె చేసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021 జూన్ నుండి 11వ పిఆర్సి అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన 2022 జూన్ నుండి వేతనాలు అమలు చేశారని గడిచిన సంవత్సర కాలం పెరిగిన బకాయి ఏరియాస్ వేతనాలు ఇస్తామని మాటలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఆందోళన చేసిన సందర్భంలో సుమారు ప్రతి కార్మికుడి సుమారు 50,000 వేల రూపాయలు రావలసి ఉండగా విడతలవారీగా ఇస్తామని హామీ ఇచ్చి మొదటి విడత ఇచ్చి మిగతా ఇవ్వకుండా విస్మరించారని ఆరోపించారు. ఏరియర్స్ బకాయిలు ఇచ్చేవరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు.

కమిషనర్ హామీ మెరుపు సమ్మె తాత్కాలిక వాయిదా...



ఏరియర్స్ బకాయిల కోసం మున్సిపల్ కార్మికులు కార్యాలయం ముందు చేస్తున్న ధర్నా వద్దకు కమిషనర్ హాజరై గతంలో అనుకున్న ప్రకారం ఏరియాస్ విడుదలవారీగా చెల్లిస్తామని ఇతర సమస్యల పరిష్కారం కోసం అధికారులు యూనియన్ నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీతో మెరుపు సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ఇచ్చిన హామీలు అమలు జరగని యెడల నిరువదిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, ఐఎన్‌టియూసి జిల్లా నాయకులు కోటగిరి శేఖర్, కార్మికులు నాగుల అరుణ, కృష్ణవేణి, సుగుణమ్మ, మాచర్ల సైదులు, నరసింహ, భాగ్యలక్ష్మి, కత్తుల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఈఎస్ఐ వైద్య సేవలందించాలి



- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికులకు ఉచిత ఈఎస్ఐ వైద్య సేవలు అందించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్మికులకు వైద్య సేవలందించే ఈఎస్ఐ డిస్పెన్సరీ కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే అందిస్తుందన్నారు. కార్మికులు ప్రతిరోజు పనికి వెళ్లాల్సి వస్తుందని దానివల్ల కార్మికులు పూర్తిస్థాయిలో వైద్య సేవలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అధికంగా ఉండే అడ్డాల వద్ద ఉదయం వేళలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలందించాలని కోరారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట కార్మికులు ఉండే ప్రాంతంలో వైద్య శిబిరం నిర్వహిస్తే ఎక్కువ మంది కార్మికులు వైద్య సేవలు పొందుతారన్నారు. కార్మికులు అవసరమైన మందులను కూడా వెంటనే ఉచితంగా పంపిణీ చేయాలని సూచించారు. ఆ విధంగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు రామారావు, రవి నాయక్, పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆశాల పట్ల ప్రభుత్వం వివక్ష

- ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలి
- సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రంలో కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పని చేసిన ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర వివక్ష ప్రదర్శిస్తూ పనిని బట్టి పారితోషకం ఇస్తున్నారని, పనిని బట్టి వేతనం తీసుకోవాల్సి వస్తే మంత్రి వర్గంలో ఉన్న వారందరి కంటే ఎక్కువ వేతనాలు ఆశా వర్కర్లుకి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణా ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నల్లగొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శనగా వచ్చి డిఎంహెచ్ఓ కొండలరావుకు కూడా వినతిపత్రం ఇచ్చారు. ప్రదర్శన అనంతరం ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డీ. మహేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ ఉదయాన్నే 7 గంటలు మొదలు రాత్రి 7 గంటల వరకు గ్రామాల్లో, పిహెచ్‌సిలలో ప్రజల ఆరోగ్యాల పట్ల అత్యంత బాధ్యతగా ఆశా వర్కర్లు పని చేస్తున్నారన్నారు. పనిని బట్టి పారితోషకం విధానం స్థానం లో నెలకు 18 వేల రూపాయలు ఫిక్స్ డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారితోషకం లేని అదనపు పనులు ఆశా వర్కర్లు తో చేయించవద్దని, లెప్రసి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఒక వాలంటీర్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పి ఆర్ సి ఏరియర్స్ ని వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున పదహారు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రమాద భీమ, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని లేని యెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, పోలే సత్యనారాయణ, బైరం దయానంద్, ఆశ యూనియన్ నాయకులు ఎస్.జయమ్మ సిహెచ్ .ధనలక్ష్మి, డి. ఇందిర, డి.కళావతి, బి.మణమ్మ టీ. పార్వతమ్మ జ్యోతి, జే.వసంత, బి.స్వర్ణ, పి. విగ్నేశ్వరి, బి.నవనీత, సైదమ్మ మంజుల, విజయ, రమాదేవి సుజాత, పద్మ నాగమణి, ప్రేమలత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి

• సేవాదళ్ యువనాయకుడు హెచ్ఆర్ నాయక్



నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనులు రాజ్యాధికారందిశగా ముందుకు సాగాలని, గిరిజలంతా ఏకం కావాలని,సూర్యాపేట నియోజకవర్గంలో అత్యధికంగా వున్న లంబాడీ ఓటర్లు మన ఓట్లతో మనజాతి వాడికి పదవి వచ్చే విదంగా మన లంబాడీల సత్తాను చాటి ఐక్యతంగా ముందుకు సాగాలని సేవాదళ్ యువ నాయకుడు హెచ్ఆర్ నాయక్ కోరారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మునగాల తహసీల్దార్‌గా ఆంజనేయులు



నవతెలంగాణ-మునగాల

మునగాల తహసీల్దార్‌గా వలిగొండ ఆంజనేయులు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈయన యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరి ష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

క్రీడలతో శారీరక, మానసిక ఎదుగుదల

• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బావి భారత క్రికెట్ క్రీడాకారులును తయారు చేయడమే లక్ష్యంగా సూర్యాపేటలో మరో క్రికెట్ అకాడమీ అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు.బుధవారం స్థానిక కుడకుడరోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌జీఎం క్రికెట్ గ్రాండ్ , అకాడమీని హైదరబాద్ క్రికెట్ అసోసియేషన్ కోచ్ గోపాల్, తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌లతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదల కు దోహదం చేస్తాయన్నారు. జీవితంలో వచ్చే ఆటు పోట్ల ను ఎదుర్కోవడానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధి లో భాగంగా యూత్ ను ప్రోత్సహించాలానే ఉద్దేశం తో త్వరలోనే ప్రభుత్వం నుండి యువతకు క్రీడాకిట్లను పంపిణీ చేస్తామన్నారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలో క్రికెట్ క్రీడారంగ ప్రగతిని కాంక్షించి అకాడమీని ప్రారంభించడం హర్షణీయమన్నారు. నెట్ ప్రాక్టీస్‌తో ప్రారంభించిన అకాడమీ వర్ధమాన క్రీడాకారులకు ఎంతో తోడ్పాటును అందించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లా నుంచి ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా అకాడమీ సేవలు అందించాలని పేర్కొన్నారు.బ్యాటింగ్‌లో బెస్ట్ కోచింగ్ ఇవ్వడమే కాకుండా క్రికెట్‌పై పూర్తి అవగాహన పెంచి మంచి ఆటగాళ్లను తయారు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎం అకాడమీ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ క్రికెట్ ఆడి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్, జుట్టుకొండ సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులుగౌడ్, మారిపెద్దిర్ శ్రీనివాస్‌గౌడ్, రంగినేనిలక్ష్మణ్‌రావు, గుండపునేని కిరణ్, ముదిరెడ్డిఅనిల్‌రెడ్డి, అన్నపూర్ణ, నరేందర్, రఫీ, ఉమా, కిరణ్, ఎస్‌జీఎం అకాడమీ యాజమాన్యం మైసం చంద్రశేఖర్,మేకపోతులసంతోష్‌గౌడ్,గాలిప్రవీణ్, వెన్నశ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



తుంగతుర్తి గడ్డమీద గులాబీ జెండాను ఎగురవేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి గడ్డమీద గులాబీ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ పిలుపునిచ్చారు.తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవసారి గాదరి కిషోర్‌కుమార్ ను సీఎం కేసీఆర్ ప్రకటించడంపై బిఆర్ఎస్ హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో నియోజకవర్గ వ్యాప్తంగా వెయ్యి మంది కార్యకర్తలతో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేను మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి గజమాలతో సత్కరించారు. అనంతరం మండల కేంద్రం చౌరస్తాలో ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ నా జీవితమంతా తుంగతుర్తి ప్రజలతో పాటు ప్రజాసేవకే అంకితమన్నారు.మరోసారి నన్ను ఆశీర్వదించి గెలిపించి ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్‌కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలిరవీందర్, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు కులు తిరుమని యాదగిరి, సంకేపల్లి నరోత్తంరెడ్డి, కందుకూరి లక్ష్మయ్య కందుకూరి బాబు, తెడ్డు భాస్కర్, డీసీసీబీ డైరెక్టర్ గుడి పాటి సైదులు. తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య .నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు గుండగాని సోమశేఖర్, రైతుబంధుసమితి అజిల్లా ధ్యక్షుడు ఎస్ ఏ రజాక్ కందుకూరి ప్రవీణ్, ఎర్రగణేష్, పి.గణేష్, అడ్డబొట్టుచారి, త్రిశూల్, శ్రీను,నాని, ఎం డి షకీల్, రవీందర్ పాల్గొన్నారు.



కుక్కడపు ప్రసాద్ ఆశయాలు సాధిద్దాం

నవతెలంగాణ-కోదాడరూరల్

కుక్కడపు ప్రసాద్ ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని సీపీఎం(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు కోరారు.బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్ లో కుక్కడపు ప్రసాద్ మూడో వర్ధంతి సభ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలను చైతన్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపైన అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. విద్యార్థి ఉద్యమం నుండి తాను చనిపోయేంతవరకు కార్మికుల కోసం కర్షకుల కోసం అనునిత్యం ఎర్రజెండా ఎత్తుకొని రాజీలేని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు.నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీని కార్మిక సంఘాన్ని నిర్మాణం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, బెల్లంకొండ సత్యనారాయణ, పార్టీ టోన్ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని,వి.నారాయణ, దాసరి శ్రీనివాస్, డాక్టర్ సూర్యనారాయణ, పి.కాటయ్య, నక్కగోపి, గంటనాగరాజు, జె.సాయి, పాపాచారి, సంగమయ్య, బాబు, మరియన్న, ఏసోబు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో పట్టణంలో వివిధ వార్డులలో అనారోగ్య కారణాలతో ఉన్నవారికి మంజూరైన లక్షా 33 వేలా 500 రూపాయల విలువ కలిగిన ఆరు చెక్కులను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్ బుధవారం అందజేశారు.వీరబాబుకు రూ.42 వేలు, కె..అంజలికి రూ.37 వేలు, డి.జీవమ్మకు రూ.26 వేలు, పి.ఉషకు రూ.16 వేలు, జి.అరుణకు రూ.7500, ఎ.పల్లివికి రూ.5 వేల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు,కౌన్సిలర్లు కేఎల్ఎన్.రావు,ఓరుగంటి నాగేశ్వర్‌రావు, భూక్యా చంద్రమౌళి, నాయకులు సోమగాని ప్రదీప్, మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటేశ్వర్లు, శీలం సైదులు, కోర్సు వెంకయ్య వినయ్, గొల్లపూడి దయాకర్, నాగరాజు, ఎం.సాయి, కె.నరేశ్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ ఒకటి నుండి 7 వరకు..

దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సెప్టెంబర్ ఒకటి నుండి 7 వరకు దేశవ్యాప్తంగా అధిక ధరలు, నిరుద్యోగ సమస్యపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన ఆపార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న అధిక ధరలు, నిరుద్యోగ సమస్యలపై వారం రోజులపాటు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని కేంద్ర కమిటీ నిర్ణయించిందన్నారు. దేశంలో రోజు రోజుకు పేదల సంఖ్య, దరిద్రం పెరుగుతుందన్నారు.గతంలో దేశంలో 124 మంది కోటీశ్వరులు ఉంటే ప్రస్తుతం 145కు సంఖ్య పెరుగుతుందన్నారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో కోటి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం మూలంగా రైతులు, వ్యవసాయ కార్మికులు,వృత్తిదారులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ధరల వ్యతిరేకంగా కలిసిచ్చే శక్తులతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వార్షికోత్సవ సభలను అన్ని పోరాట కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులనన్నారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. హర్యానా రాష్ట్రంలో హిందూ, ముస్లిముల మధ్య, మణిపూర్‌లో నాగా, కుకీల మధ్య, కాశ్మీర్ ఫైల్స్ పేరుతో సినిమా, కేరళ స్టోరీతో సినిమా, రజాకార్ ఫైల్స్ పేరుతో తెలంగాణలో సినిమా తీసి చరిత్రను మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు.నాటి తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా పేదలకు 10 లక్షల ఎకరాల భూమి, దొరల వెట్టి నుండి 4 వేల గ్రామాల విముక్తి జరిగిందన్నారు.దున్నే వాడికి భూమి, కౌలుదారులకు రక్షణచట్టం,ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,పౌర హక్కులు వచ్చాయని గుర్తు చేశారు.తెలంగాణ సాయుధపోరాటయోధుల స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసి, మతోన్మాదం మూఢనమ్మకాలు కుల, మతాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. తెలంగాణ గడ్డమీద బీజేపీని, దాని భావజాలాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.తెలంగాణలో బీజేపీ ఆటలను కట్టడి చేయడం కమ్యూనిస్టుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి ఐక్యంగా పోటీ చేస్తామన్నారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, మేకనబోయిన సైదమ్మ,వీరబోయిన రవి, మేకనబోయని శేఖర్ పాల్గొన్నారు.

మానవీయ ముఖ్యమంత్రి కేసీఆర్

• రూ.4016కు పెరిగిన వికలాంగుల పెన్షన్

•రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



దేశంలో ఎక్కడా లేని విధంగా వికలాంగుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, దేశంలోనే కాదు ప్రపంచంలోనే మరక్కడా లేని సంక్షేమపథకాలను తెలంగాణ రాష్ట్రం అందజేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక క్యాంప్ ఆఫీస్ పక్కన గల మార్కెట్ యార్డ్ నందు వికలాంగుల పించన్లు రూ.3016 నుండి రూ.1000 పెంపుతో రూ.4016 మంజూరు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ.4016 అందజేస్తుందన్నారు.తెలంగాణలో ఇస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే కాదు ప్రపంచంలో కూడా ఎక్కడ ఇవ్వడం లేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు .వికలాంగులలో చదువుకునే వారికి లాప్‌ట్యాప్‌లు, ఉద్యోగం చేసే వారికి స్కూటర్లు, ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్ అందజేసిందన్నారు. వికలాంగుల పెన్షన్ ఇతర రాష్ట్రాలలో గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ,మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఎంత తక్కువ పెన్షన్ ఇస్తున్నారో విధానాన్ని మంత్రి సభలో వివరించి తెలిపారు. ఈరోజు 2 కోట్ల 7 లక్షలా 66వేలా 736 రూపాయలు వికలాంగుల కోసం సూర్యాపేట నియోజకవర్గంలో ఇస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సీహెచ్ ప్రియాంక,డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీటీసీలు జీడిభిక్షం, నెమ్మాది భిక్షం, వికలాంగుల జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మంచి చిత్రాలకెప్పుడూ ప్రజల ఆదరణ

•మిస్టర్ ప్రెగ్నెంట్ చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు వందనాలు సినీ హీరో సోహెల్, మైక్‌టీవీ అధినేత నిర్మాత అప్పిరెడ్డి

•నిర్మాత అప్పిరెడ్డిని సన్మానించిన కోదాడ వాసులు

నవతెలంగాణ-కోదాడరూరల్



మంచి చిత్రాలను తెలుగు ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని బిగ్‌బాస్ రన్నర్,సినీ హీరో సోహెల్ అన్నారు.తాను నటించిన చిత్రం మిస్టర్ ప్రెగ్నెంట్ చిత్రానికి మంచి ఆదరణ లభిస్తుండడంతో బుధవారం పట్టణంలోని థియేటర్‌లో తన టీంతో కలిసి సందడి చేశారు. అనంతరం ఆయన నిర్మాత, మైక్ టీవీ అధినేత అప్పిరెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ... పట్టణానికి చెందిన అప్పిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స్ మంచి సినిమాలను తీస్తూ ప్రజాదరణ పొందడం అభినందనీయమన్నారు.మిస్టర్ ప్రెగ్నెంట్ చిత్రాన్ని మహిళలు ఆదరించటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.. భవిష్యత్తులో మరిన్ని ప్రజల ఆదరణతో సందేశాత్మక చిత్రాలలో నటిస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం హీరో సోహెల్‌తో సెల్ఫీలు దిగేందుకు పేక్షకులు పోటీపడ్డారు.అనంతరం మైక్ టీవీ అధినేత సినీ నిర్మాత అప్పిరెడ్డి పట్టణ వాసి కావడంతో, ఆయన తీస్తున్న మంచి చిత్రాలను అభినందిస్తూ పట్టణ ప్రజలు అభిమానులు ఆయనకు మద్దతుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అప్పిరెడ్డి యువసేన నాయకులు చక్రధర్‌రావు, వెంకట్‌రెడ్డి, గుండు సతీష్, కత్రం వీరారెడ్డి, షరీఫ్,మాదాస్ నాగరాజు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-నూతనకల్



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్లు భాగంగా నూతనకల్ మండలపరిధిలోని వెంకేపల్లి,దిర్శనపల్లి, పెద్దనెమిల, మాచినపల్లి, లింగంపల్లి గ్రామాల గ్రామపంచాయతీలను బుధవారం డీఎల్‌పీఓ సాంబిరెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియలో భాగంగా నాలుగేళ్ల ప్రొఫెషనరీ కాలం పూర్తయిన కార్యదర్శుల పనితీరు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో చేపట్టిన పనుల ఆధారంగా మార్పులు కేటాయించి నివేదికలను సిద్ధం చేస్తామన్నారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలు రికార్డులను తనిఖీ చేసి గ్రామాలలోని రోడ్లు కాలువలు నర్సరీలు,తడి,పొడి చెత్తసేకరణ, వైకుంఠదామాలు, పల్లెప్రకృతివనాలు, ప్రగతిపనులను గ్రామపంచాయతీ అధికారుల నిర్వహణను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు బాణాల మధుసూదన్‌రెడ్డి, తాళ్లపల్లి వెంకన్న, వినోద, గంగరాజు వెంకట్‌రెడ్డి, ఉమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనస్వాగతం

నవతెలంగాణ-మద్దిరాల



మూడోసారి తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన మొదటిసారి తుంగతుర్తి నియోజకవర్గంలోని అర్వపలి లోని శ్రీ యోగి లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి వస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌కు స్వాగతం పలికేందుకు బుధవారం మండలం నుండి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు బైక్‌ర్యాలీగా తరలివెళ్లాయి.ర్యాలీని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ.రజాక్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, సర్పంచులఫోరం మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీరాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్‌రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగల వెంకన్న, వివిధ గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రమాదవశాత్తు మృతి చెందిన బొల్లంపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు గద్దగూటి తులసీదాస్ కుటుంబానికి బుధవారం హైదరాబాద్‌లోని టోల్‌ప్లాజా టూరిజం లో బుధవారం మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ రూ.లక్ష చెక్కును అందజేశారు.అదేవిధంగా ఐదేండ్ల పాటు కూతురుకు నెలకు రూ.3 వేల చొప్పున అందజేస్తామన్నారు.చెక్కు రావడానికి కృషి చేసిన జర్నలిస్టు వజ్జె వీరయ్యయాదవ్‌కు కుటుంబసభ్యులు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీయూ డబ్ల్యూజేహెచ్ 143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్యయాదవ్ పాల్గొన్నారు.



వికలాంగులను ఆదుకుంటున్న ప్రభుత్వం

• ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వం వికలాంగులను ఆదుకుంటుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వికలాంగులకు అదనంగా పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొని వారికి ప్రొసిడింగ్ ప్రతులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పెరిగిన పెన్షన్‌లతో వికలాంగుల కుటుంబాల్లో నూతన వెలుగులు నిండుతాయన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షులు సుంకరి అజయ్‌కుమార్, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, వైస్‌ఎంపీపీ రాణి బ్రహ్మయ్య, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు, టౌన్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ విజయ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





ప్రజలకు నిరంతరం సేవలందిస్తా

• ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

నవతెలంగాణ-అర్వపల్లి

కేసీఆర్ ఆశీర్వాదం.తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల దీవెనలు ఉన్నంతవరకు ఎల్లప్పుడూ తుంగతుర్తి ఎమ్మెల్యేగా సేవలు చేస్తూ ఉంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో మండల కేంద్రంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అంతకుముందు ఎమ్మెల్యే శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యేకు ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావులవీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్,ఆలయచైర్మెన్ చిల్లంచర్ల విద్యాసాగర్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు.ఆలయంలో సత్కరించారు.ఆలయ అర్చకులు రాంబాబు,పవన్ అయ్య పూర్ణకుంభంతో ఎమ్మెల్యేలను స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో పూజలను నిర్వహించారు. ఆలయం నుండి కూడలి వరకు వారి ర్యాలీని నిర్వహించారు. తిరుమలగిరి వరకు నిర్వహించారు .స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఖడ్గం అందజేసి గజమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ , ఎంపీపీ మన్నెరేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్,పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మొరిశెట్టి ఉపేందర్ పాల్గొన్నారు.

నేడు చలో కలెక్టరేట్

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలోకలెక్టరేట్ నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ తెలిపారు.బుధవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.5177 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, వాటిని విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.వీటితో మెస్,కాస్మోటిక్ చార్జీలను కూడా ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిందన్నారు. విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర పన్నడం సరికాదన్నారు.సంక్షేమ వసతి గృహాలకు, గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్టుగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్, తాళ్లవినయ్, క్రాంతి అరుణ్, గోపి,వేణు, లెనిన్, నాని తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మూడోసారి ఆశీర్వదించండి

నవతెలంగాణ-నాగారం

తుంగతుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మూడోసారి ఆశీర్వదించితనను గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ కోరారు. బుధవారం అర్వపల్లి, నాగారం మీదగా తిరుమలగిరికి వెళ్తున్న బైక్‌ర్యాలీలో ఆయన మాట్లాడారు.సీఎంకేసీఆర్ తనపై నమ్మకం ఉంచి మూడోసారి టికెట్ కేటాయించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



హెచ్ఎంలు, పీఈటీలతో సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఆగస్టు 29, 30 న మండల స్థాయి పాఠశాలల స్థాయి క్రీడల నిర్వహణకై మండలంలోని అన్ని ప్రభుత్వప్రైవేటు పాఠశాలల సమావేశం బుధవారం ఎంఈఓ శాంతయ్య అధ్యక్షతన మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీల సమావేశం మండల వనరుల కేంద్రంలో నిర్వహించారు.జలాల్‌పురం జెడ్పీహెచ్ఎస్‌లో క్రీడాపోటీలు నిర్వహించాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం కే అశోక్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి అశోక్ , జెడ్పిహెచ్ఎస్ తొండ డి.వెంకట్, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలరాజు,మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-మఠంపల్లి



భర్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..రఘునాథపాలెంకు చెందిన ముత్యాలంపాటి సిద్ధయ్య(28) భార్యవేరే వ్యక్తితో లైంగిక సంబంధం పెట్టుకుంది.ఈ విషయమై సిద్ధయ్య తన భార్యను మందలించినా తన తీరును మార్చుకోలేదు.ఈ క్రమంలో మనస్తాపం చెందిన సిద్ధయ్య బుధవారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని తమ్ముడు ముత్యాలంపాటి బ్రహ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రామ్మూర్తిగౌడ్‌కు పరామర్శ

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర బీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు అనంతుల రామ్మూర్తిగౌడ్ తండ్రి అనంతుల సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని రాష్ట్ర బీసీ సంఘం నాయకులు బుధవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ కె.కిశోర్‌గౌడ్, ఆలిండియా గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని రాజు, ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాబ్, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్,ఎంబీసీ వార పత్రిక ఎడిటర్ బెక్కం వెంకట్, వెలుతురు పత్రిక ఎడిటర్ బక్క యాదయ్యగౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్,బీసీ సంఘం నాయకులు చంద్రశేఖర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మండల విద్యార్థుల ప్రయాణికుల సౌకర్యార్థం, పొలంలో రాణి గ్రామాలకు అన్నివేళలా బస్సు సౌకర్యం కల్పించాలని, బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బస్సు సమస్యలపై స్పందించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యాదగిరిగుట్ట డీఎం, సీఐలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

29న జెడ్పీసర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ సమావేశం ఈనెల 29న ఉదయం 10:30 గంటలకు జెడ్పీ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్ .కృష్ణారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు సకాలంలో సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు.

ఎంపీటీసీలకు ఇచ్చే గౌరవం ఇదేనా!

- ఎంపీపీ తీరును తప్పు పట్టిన ఎంపీటీసీలు
- సర్వసభ్య సమావేశం బహిష్కరణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఎంపీపీ కొత్త ఉమాదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీటీసీలు బహిష్కరించారు. మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) ఎంపీటీసీ సభ్యులు దోడ వినోద్ రెడ్డి అనారోగ్యంతో జూలై 8న మృతి చెందారు.వినోద్ రెడ్డి మరణానంతరం నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మొదటిది కావడంతో సభ ప్రారంభం కు ముందే ఆయన అకాల మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించకుండా ఎంపీపీ గుత్తా ఉమాదేవి సభను ప్రారంభించారు. వ్యవసాయ శాఖ పై సమీక్ష పూర్తయింది. అనంతరం కొంతమంది ఎంపీటీసీలు సభ దృష్టికి తేవడంతో ఎంపీపీ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఎంపీపీ గుత్తా ఉమాదేవి చనిపోయిన ఎంపీటీసీలకే కనీస గౌరవం ఇవ్వడం లేదు మాకేం గౌరవిస్తుంది అంటూ సర్వేలు ఎంపీటీసీ ఈసం యాదయ్య సభను బహిష్కరిస్తున్నట్లు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.సమావేశానికి హాజరైన ఎంపీటీసీల్లో పుట్టపాక ఎంపీటీసీ మర్రి వసంత మినహా మిగతా ఎంపీటీసీలు దోనూరి శ్రావణి ఈసమయాదయ, నర్రిపావని,కరెంటు విజయ లక్ష్మి, బచ్చనగోని గాలయ్య తదితరులు సభను బహిష్కరించి వెళ్లారు.ఉదయం 10:30 కు ప్రారంభం కావాల్సిన సమావేశం ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో కోరం లేని కారణంగా గంట వాయిదా వేస్తున్నట్లు 11 గంటలకు ఎంపీడీవో రాములు అధికారికంగా ప్రకటన చేశారు.ఫోన్ల ద్వారా ఎంపీటీసీలను రప్పించిన ఎంపీడీవో తిరిగి 12.20కి సభను ప్రారంభించారు.తిరిగి12.45 నిమిషాలకు ఎంపీటీసీలు బహిష్కరించిన కారణంగా సభ మళ్ల వాయిదా పడింది.ఎంపీటీసీలు సభకు హాజరై సంతకాలు పెట్టి మధ్యలో బహిష్కరించడం సరైనది కాదని ఎంపీపీ గుత్తా ఉమాదేవి ఆరోపించారు. సమావేశానికి వచ్చిన ఎంపీటీసీలకు నేనేమీ అవమానం చేశానని ఆమె అన్నారు. ఇటీవల చనిపోయిన ఎంపీటీసీ దోడ వినోద్ రెడ్డికి సంతాపం, మౌనం పాటించకుండా సభను ప్రారంభించడం తన పొరపాటేనని ఒప్పుకున్నారు.ఎంపీటీసీలు కావాలనే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీటీసీలు లేని కారణంగా సభ నడపడం కుదరదని ఎంపీడీవో చెప్పారు.ఎంపీటీసీలు సంతకాలు పెట్టి మధ్యలో ఎట్ల వెళ్ళిపోతరు తిరిగి ఫోన్ చేసి రప్పించు,సభ నడవాల్సిందే అని ఎంపీడీవో రాములు పై ఎంపీపీ గుత్తా ఉమాదేవి ఆగ్రో వ్యక్తం చేశారు. గ్రామాల సమస్యలు చెప్పుకుందామని సభకు వస్తే ఎంపీటీసీలు సభను బహిష్కరించి వెళ్లడం ఎంపీడీవో సభను వాయిదా వేయడం సరైన పద్ధతి కాదని,మా సమయం అంతా వృధా చేశారని నారాయణపురం సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి అన్నారు.సర్పంచ్ లు వచ్చినా రాకపోయినా ఎంపీటీసీలు ఉండాలన్నదే మండల పరిషత్ సమావేశం ఉద్దేశం.ఎంపీటీసీలు లేకుండా సర్పంచ్ లము తీర్మానం చేయగలమా అని వాయిలపెల్లి సర్పంచ్ జక్కర్తి పాపయ్య అనడంతో సర్పంచ్లందరూ సభ నుంచి వెళ్లిపోయారు.ఎంపీటీసీలు సభను బహిష్కరించడానికి ఇటీవల మృతి చెందిన ఎంపీటీసీ దోడ వినోద్ రెడ్డి సంతాప తీర్మానం ఒక కారణమైతే ప్రధాన కారణం ఎంపీపీ,ఎంపిటిసి లకు మధ్య గత కొంతకాలంగా మనస్పర్ధలు రావడమేనని పలువురు చర్చించుకుంటున్నారు.ఎంపీపీ గుప్త ఉమాదేవి పై 11 మంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానానికి జూలై 6న చౌటుప్పల్ ఆర్డీవోకు నోటీసులు అందజేశారు.చౌటుప్పల్ ఆర్డీవో అవిశ్వాస ఓటింగ్ జూలై 28న నిర్వహించేందుకు తేదీని ఖరారు చేశారు. అవిశ్వాస ఓటింగ్కు రెండు రోజుల ముందే ఎంపీపీ కోర్టును ఆశ్రయించి స్టే ద్వారా అవిశ్వాస ఓటింగ్ ను అడ్డుకున్నారు.దీంతో ఎంపీటీసీలకు ఎంపీపీ కి మధ్య మరింత దూరం పెరిగింది. దీంతో ఎంపీటీసీలు ఎంపీపీ నిర్వహించే సమావేశానికి హాజరు కావద్దని హాజరైన ఇబ్బందులకు గురిచేయాలని రాజకీయ ఎత్తుగడలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.అందులో భాగంగానే సంతాప తీర్మానం సాకుతో సమావేశానికి హాజరైన ఎంపీటీసీలు సభను బహిష్కరించారని ప్రచారం జరుగుతోంది.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధనాలపై పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ- బీబీనగర్



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి .జహింగిర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పేదలపై అనేక బారాలు వేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తు మరోవైపు కార్పొరేట్ వ్యక్తులకు పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇస్తున్నదన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానలకు వ్యతిరేకంగా చేపటే నిరసనలకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలో రోజు రోజుకు నిత్యావసర సరుకులు ధరలు అదుపు లేకుండా పెరుగుతున్నాయని, బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయని తెలిపారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ తోడై నిత్యావసర సరుకులపై 12 నుంచి 18 శాతం పన్నులు వేయడంతో అనివార్యంగా ధరలు పెరుగుతున్నాయని తెలిపారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకులు తగ్గించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టాలని పేదలపై వేసిన పనుల భారాన్ని పూర్తిగా తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు సభ్యులు సందేల రాజేష్. వెంకటేష్, ధరావత్ రమేష్, మండల కమిటీ సభ్యులు కుమార్ శ్రావణ్, బాల నరసింహ, జంగయ్య, సుబ్బారెడ్డి, పొట్ట యాదమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిన కేసీఆర్

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి



ఆసరా పింఛన్ పెంచి వికలాంగుల మనస్సులో చిరస్థాయిగా కేసీఆర్ నిలిచారని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భువనగిరి ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వికలాంగులకు పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. భువనగిరి నియోజకవర్గంలో వికలాంగులకు ప్రతినెల 4 కోట్ల 5లక్షల రూపాయల ఆసరా పెన్షన్ లను అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనస్సుతో రూ. 3016 పింఛన్ రూ. 4016 పెంచారని కొనియాడారు . అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు పెద్ద దిక్కుగా నిలిచిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని మరోసారి రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకునే బాధ్యత మనదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, ఎంపిపిలు ప్రభాకరరెడ్డి, సుధాకర్ గౌడ్, ఎస్.రమేశ్, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, జడ్పిటిసి లు గోలి ప్రణతి, కోట పుష్పలత, వాకిటి పద్మ, మండల అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, అధికారులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్ గోపిరెడ్డి వీరారెడ్డి

నవ తెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల రికార్డులను అదనపు కలెక్టర్ గోపిరెడ్డి వీరారెడ్డి పరిశీలించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు మండల అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం హరితహారం లో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి పద్మజ రాణి, డిపిఓ సునంద, డిఎల్ పి ఒ యాదగిరి, ఎంపీడీవో సరిత, ఎంపీఓ శ్రీమాలిని, సర్పంచ్ దామోదర్ గౌడ్,పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్‌డీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ -ఆలేరుటౌన్





ఎన్‌పీఆర్‌డీ నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులుగా గొడుగు దాసు, ప్రధాన కార్యదర్శిగా ఐరేని నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. ఆలేరు పట్టణ కేంద్రంలోనిషాదీ ఖానా, వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ సదస్సులో జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్ సమక్షంలో ఎన్నుకున్నారు. మంగళవారం నిర్వహించిన సదస్సులో నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ గౌరవాధ్యక్షులుగా దాసు శంకర్, ఉపాధ్యక్షులు గామధిర పద్మ, మద్దెల విజయ్ కుమార్ ,గాజుల విజయ, సహాయ కార్యదర్శిగా నాగయ్య , బి. ఎల్లయ్య, సముద్రాల. వేణు, కోశాధికారిగా మెరుగు బాబుతో పాటు మరో 22మందితో కమిటీని ఎన్నుకున్నారు.



చంద్రయాన్ రాకెట్ నమూనాతో ట్రినిటీ విద్యార్థులు

నవతెలంగాణ-చౌటుప్పల్

భారతదేశ వైజ్ఞానికుల పరిశోధనలు విజయవంతం కావాలని కోరుతూ బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు చంద్రయాన్ రాకెట్ నమూనా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు మాట్లాడారు. చంద్రయాన్ - 3 మిషన్‌లోని జాబిల్లిపై విక్రమ్ విజయవంతంగా కాలుమోపాలని, భారత పరిశోధన సంస్థలు విజయవంతం కావాలని పాఠశాలలోని విద్యార్థులు వారం రోజుల నుండి ప్రార్థిస్తున్నారని తెలిపారు.

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు

- జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయివేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈనెల 25న ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలో వివిధ కంపెనీలు పాల్గొని 300 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కస్టమర్ సర్వీస్ అసోసియేట్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్, ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, ఫార్మసీ ట్రైనింగ్, బ్రాంచ్ రిలేషన్షిప్ మేనేజర్, వర్చువల్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్, వెబ్ డెవలపర్స్, గ్రాఫిక్ డిజైనర్స్, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగాల ఖాళీలు 200 పోస్టులు ఉన్నట్లు పోస్ట్ పార్టీ ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ పొంది ఉండాలని పేర్కొన్నారు. సాలరీ 11900 ప్రారంభంలో ఉంటుందని హైదరాబాద్‌లో పని చేయాల్సి ఉంటుందని న్నారు. క్యూఆర్ సేల్స్ ఇన్ పేటియం 100 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు టెన్త్ నుంచి డిగ్రీ పాసైన వారు అర్హులని 15వేల రూపాయల శాలరీ ఉంటుందని పేర్కొన్నారు. యాదాద్రి డిస్ట్రిక్ట్, హైదరాబాద్ జిల్లాలో చేయాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఈనెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు హాజరు కావలసిందిగా కోరారు.

వానకాలం ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసుకోవాలి

- ఆదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వచ్చే వానకాలం (ఖరీఫ్ సీజన్) సంబంధించి రైతుల నుండి వరి ధాన్యం కొనుగోళ్ళు పక్కాగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన ఛాంబర్లో జిల్లా అధికారులతో వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి ధాన్యం కొనుగోలు కోసం చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి కేంద్రంలోనూ టార్పాలిన్లు, తేమ యంత్రాలు, తూనిక యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని, కావాల్సిన గన్నీ బ్యాగులను, అలాగే ధాన్యం రవాణా కోసం తగిన వాహనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సహకార అధికారి ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.



ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశావర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారం ఇచ్చారని పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు కోరారు. బుధవారం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు గ్రామ సీమలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆశా వర్కర్లను నియమించారన్నారు. ఏండ్ల తరబడిగా పనిచేస్తున్న ఫిక్స్ వేతనం లేకుండాచెల్లించకుండా పారితోషికాల పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నదన్నారు. కనీస వేతనం రూ.18000 చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగాని లలిత, నాయకులు సంతోష, మండల అధ్యక్షురాలు జ్యోతి, పుష్ప, సంతోష సప్న, అరుణ, లింగ, లక్ష్మి, నాగలక్ష్మి, పద్మ బాలమణి, శోభ, హేమలత, సౌభాగ్యలు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గిరిజనతండాలు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య

నవ తెలంగాణ -బొమ్మలరామారం



సమస్యల వలయంలో గిరిజన తండాలు కొట్టుమిట్టాడుతున్నాయని కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. బుధశారం మండలంలోని పిల్లిగుండ్ల తండాలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజన తండాలో ఏ గడప తట్టితాఏ మనిషిని పలకరించినా సమస్యలు వినిపిస్తున్నాయన్నారు. తనకు అవకాశమిస్తే గిరిజన తండాల రూపురేఖలు మారుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేశం, మహిళా అధ్యక్షురాలు సునీత నాయక్, ఎంపిటిసి శ్రీహరి నాయక్, హేమంత్ రెడ్డి, రాజిరెడ్డి,చీర సత్యనారాయణ, మొకు మధుసూదన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోపి కృష్ణ, చీర బాలకృష్ణ, శ్రవణ్ యాదవ్, పిడుగు జానీ, అలిమ్, జమీల్, సంగీ చక్రి, నరేందర్ నాయక్, వెంకటేష్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థుల ప్రకటనతో దిక్కుతోచనిస్థితిలో ప్రతిపక్షాలు

నవతెలంగాణ-మోత్కూరు

రానున్న ఎన్నికలకు సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అభ్యర్థులను ముందుగా ప్రకటించడంతో నిరాశ, నిస్పృహలతో ప్రతిపక్షాలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లాయని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందే అభ్యర్థులను ప్రకటిస్తే పార్టీలో అంతర్గత కలహాలు వస్తే ప్రతిపక్షాలు గోతికాడి నక్కల్లా చలి కాచుకుందామను కున్నాయని, సీఎం కేసీఆర్ వ్యూహంతో దిమ్మతిరిగిందన్నారు. కేసీఆర్ ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీ చేస్తున్నారని కాంగ్రెస్, బీజేపీ నాయకులు శికండి మాటలు మాట్లాడుతున్నారని, స్వంత నియోజకవర్గం కొడంగల్ లో గెలువలేని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పనికిమాలిన సవాళ్లతో నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని, జనాల్లో ఆయన పలుచనవ్వడమే తప్ప కేసీఆర్ ఇమేజ్ కి డోకా లేదని, రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. ప్రజలకు మేలుచేసేందుకు, అభివృద్ధికి, రాష్ట్ర బాగు కోసం కేసీఆర్ నిరంతరం తాపత్రయపడతారని తెలిపారు. ప్రజలసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ఇదే విధంగా కొనసాగేలా ప్రజలు సీఎం కేసీఆర్ ను దీవించి బీఆర్ఎస్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయం అందించడం ఖాయమన్నారు.

మున్సిపల్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో మున్సిపల్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి మున్సిపల్ కమిషనర్ బి, నాగిరెడ్డి కి ,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్‌లకు వినతి పత్రాలు అందజేశారు. .ఈకార్యక్రమంలో కార్మికులు చిట్యాల కుమార్ నరేందర్ పెంబర్తి రాజేష్, ఎర్రవెల్లి సుధాకర్, కానుకుంట్ల కృష్ణ, రాజేష్, మధుబాబు, ఉమేష్, కాంగ్రెస్ నాయకులు కాలియా నాగరాజు, నిసంగి కళ్యాణ్ పాల్గొన్నారు.



మునుగోడు బరిలో వామపక్షాల అభ్యర్థి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం
- కేసీఆర్ మిత్రదోహి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



వచ్చే ఎన్నికల్లో వామపక్ష పార్టీల అభ్యర్థి మునుగోడుబరిలో ఉంటారని సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బండ శ్రీశైలం అన్నారు.బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మాట్లాడుతూ మునుగోడు బరిలో వామపక్ష పార్టీలు పోటీ చేస్తాయన్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో బిజెపిని ఓడించడం కోసం బిఆర్ఎస్ తో కలిశామ న్నారు.బిజెపికి వ్యతిరేకంగాపనిచేసే పార్టీలు ఏకంగా ఉండాలనేది తమ నిర్ణయమన్నారు. బిఆర్ఎస్ నేతలు పొత్తుపై స్పష్టత ఇవ్వకుండా నేరుగా అభ్యర్థులను ప్రకటించడం సమంజసం కాదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో లింకు రోడ్లు, బీటి రోడ్లువేస్తామని హామీ ఇచ్చిఇంతవరకు ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదన్నారు. వామపక్షాలు లేకపోతే మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచేవారన్నారు. ఇప్పుడు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మునుగోడులో ఎలా గెలుస్తుందో,తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు.' ముఖ్యమంత్రి కేసీఆర్ వామపక్షాలను మిత్ర ద్రోహం చేశారన్నారు.

సీసీరోడ్డు పనులను పరిశీలించిన సర్పంచ్ రాములు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణం పనులను సర్పంచ్ భీమగాని రాములు గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గ్రామంలో పారిశుధ్యంపై అంతర్గత మురికి కాలువలపై మౌలిక వసతులపై దృష్టి సారించామన్నారు. గ్రామంలో 90శాతం వరకు సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. . ఇంకా రెండు నెలల్లో గ్రామంలో పారిశుధ్య పనులు, కరెంటు పనులు, మౌలిక వసతులు పూర్తిచేసి గ్రామ ప్రజల మన్నన పొందే దిశగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

మోత్కూరు సబ్ రిజిస్ట్రార్‌గా గౌస్‌బాబా

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు సబ్ రిజిస్ట్రార్‌గా ఎండి.గౌస్ బాబా నియమితులయ్యారు. మోత్కూరు సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న బి.సురేందర్ నాయక్ పై అవినీతి ఆరోపణలు రావడంతో గత మార్చిలో ఆయన లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోయారు. దీంతో ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ గా మహేందర్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వం తాజాగా సబ్ రిజిస్ట్రార్ల బదిలీలు చేపట్టడంతో సురేందర్ నాయక్ సూర్యాపేట కు బదిలీ అయ్యారు. ఆయనస్థానంలో మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ గా సంగారెడ్డిలో జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్నఎండి.గౌస్ బాబా బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఒకట్రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.



అంతర్జాతీయ సహకార సంఘాల సమావేశానికి మహేందర్‌రెడ్డి హాజరు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో అంతర్జాతీయ సహకార సంఘాల అభివృద్ధి సమావేశాలు రెండు రోజుల నుండి జరుగుతుండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరయ్యారు. సహకారా సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డిని పలువురు అభినందించారు. షాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సహకార సంఘాల అభివృద్ధి సంస్థ సభ్యులు, వివిధ దేశాల నుండి హాజరైన ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో శ్రీసంతోష్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మోత్కూరు

మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాల్లో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సంతోష్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. యూనివర్సిటీ ప్రకటించిన 4వ, 6వ సెమిస్టర్ ఫలితాల్లో పలువురు విద్యార్థులు ర్యాంకులు సాధించారని కాలేజీ ప్రిన్సిపాల్ బి.విజయ్ కుమార్ బుధవారం విలేకరులకుతెలిపారు. 6వ సెమిస్టర్ ఎంపీసీలో వల్లకాటి స్వాతి 9.04 జీపీఏ, మేడబోయిన గంగా 7.48, బీజడ్ సీలో ముప్పిడి రేష్మా 8.84, ఉండ్రాళ్ల నవ్య 7.40, బీకాం కంప్యూటర్స్ లో గండెగాని విజయ్ కుమార్ 8.0, గొలుసుల అఖిల 7.84, 4వ సెమిస్టర్ ఎంపీసీలో దొంగరి అశ్విని 8.8, శ్రీరాముల శిరీష 7.80, బీజడ్ సీలో చిలివేరు సోని 9.0, కంబాల మౌనిక 8.92, బీకాం కంప్యూటర్స్ లో ఎడమ రేణుక 8.72, కేసర్ల రేణుక 7.84జీపీఏతో ర్యాంకులు సాధించినట్టు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయనతో పాటు కాలేజీ కరస్పాండెంట్ చౌగోని సత్యంగౌడ్, చైర్మెన్ పారునంది సూరి బాబుశర్మ అభినందించారు.

ఎమ్మెల్యేని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థిగా మరోసారి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో బుధవారం మర్రిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మార్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ -మిర్యాలగూడరూరల్

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం బిజెపి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ధర్నా చేపడుతున్న బిజెపి కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం తగదన్నారు. వెంటనే పోలీసులు అరెస్టు చేసిన బిజెపి నాయకులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తం రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రతన్ సింగ్ నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, కిషన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కన్మంత రెడ్డి అశోక్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీసీ సంఘాల నేతలే బీసీ ద్రోహులు'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సాధకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మీద బీసీ సంఘాల పేరుట అవాకులు, చవాకులు పేలుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, వేరే బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఖబర్దార్ అని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎన్నికల సమయంలో, ఉప ఎన్నికల సమయంలో ఎంతమంది బీసీ అభ్యర్థుల తరపున మీరు పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులు గెలవాలని ఎక్కడ ప్రచారం చేశారని మీకు బీసీలు ఎందుకు సపోర్ట్ చేయాలని ఆయన ప్రశ్నించారు. బీసీలతో పాటు అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం కు బీసీ సామాజిక వర్గం ప్రజల మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన మాచర్ల సైదులు అకాలంగా మృతి చెందారు. బుధవారం బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు మృతుని అంత్యక్రియలు నిమిత్తం కుటుంబ సభ్యులకు పంపించిన రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ రవీందర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, రఘు, తిరుమలేష్, జానరెడ్డి, గోపి, నాగరాజు అలగడప శివ, శ్రీను, రమేష్, నాగరాజు, నరేష్, సాయి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని మాచనపల్లి,గోపాలపురం, ధర్మాపురం,కన్నెకల్, గార్లకుంటపాలెం, నారాయణపురం, కేశవపురం గ్రామాల నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖరరావు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్‌కు రెండవసారి టికెట్ కేటాయించడం పట్ల బుధవారం రోజు ప్రజా ఆశీర్వాద ర్యాలీ మలిదశ ఉద్యమకారుడు నిడమనూరు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పగిళ్ల సైదులు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి 160 బైక్ లతో 300 మందితో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఏళ్ల పిచ్చిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంజిరాల దిలీప్ కుమార్, సర్పంచులు కాటపల్లి వెంకన్న,జొన్నలగడ్డ శ్రీనివాసరెడ్డి,చింతరెడ్డి యాదగిరిరెడ్డి,ఆవుల వెంకన్న, జిల్లా నాయకులు దర్శనం శ్రీను, తవిటి సైదులు,వీరబోయిన నాగరాజు, కన్నెబోయిన నాగరాజు,బూర రమేష్, పెద్ది కృపాకర్, వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మునుగోడు బరిలో వామపక్షాల అభ్యర్థి

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణలో మూడు నాలుగు నెలల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు బరిలో సీపీఐ, సీపీఐ(ఎం) వామపక్షాల అభ్యర్థే ఉంటాడని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. బుధవారం మర్రిగూడ



మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నీలకంఠం రాములు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడగొట్టడమే ప్రధాన ఎజెండాగా కమ్యూనిస్టులు బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చారు. కమ్యూనిస్టులు లేకపోతే మునుగోడులో బీఆర్ఎస్ గెలిచేదే కాదన్నారు. ఏదేమైనా రానున్న సాధారణ ఎన్నికల్లో సిపిఐ,సిపిఎం వామపక్షాలు ఏకమై, బహుజనుల బలంతో మునుగోడులో తప్పకుండా గెలిచి తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు, సొప్పరి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

దళిత అజెండాపై జాతీయ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

- కన్వెన్షన్‌కు 300 మంది నేతల హాజరు
- దళితులకు రక్షణ కల్పించడంలో కేంద్రం విఫలం
- రాజ్యాంగ పరిరక్షణ కోసం కార్యాచరణ
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

హైదరాబాదులో ఈనెల 26, 27వ తేదీలలో జరగనున్న దళిత అజెండాపై జాతీయ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లోని కేవీపీఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్నా దళితులకు భూమి దక్కలేదనీ రాజ్యాంగ రిజర్వేషన్లు అమలుకై ఉద్యమించనున్నట్లు తెలిపారు. దళిత ఎజెండాపై జాతీయ కన్వెన్షన్ హైదరాబాద్ టూరిస్ట్ ప్లాజాలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాదులో జరిగే సదస్సుకు వందకుపైగా దళిత సంస్థలలోని 300 మంది నేతలు హాజరవుతారని చెప్పారు. యూజీసీ మాజీ చైర్మన్ థరూర్, ప్రముఖ సీనియర్ ఐఏఎస్ మాజీ అధికారి రాజశేఖర్‌ల నాయకత్వంలో దళిత ఎజెండాకి సంబంధించిన నోట్ రూపొందించి జాతీయ కన్వెన్షన్ ముందు ఉంచుతారని పేర్కొన్నారు. దేశంలో 40 కోట్ల ఎకరాల భూమి ఉన్న కూడా సాగు భూమి లేని నిరుపేదలుగా దళితులు ఉన్నారని రాజ్యాంగంలో విద్యా, ఉపాధి, కల్పన కోసం పొందు పరిచిన రిజర్వేషన్లు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేటు రంగంలో రాజ్యాంగ హక్కుల మనుగడకే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. మోడీ 9 ఏండ్ల పాలనలో దళితులపై పెద్ద ఎత్తున దాడులు పెరిగాయి. దళిత మహిళలపై హత్యలు, అత్యాచారాలు, నగ్న ఊరేగింపులు పెరుగుతున్న వాటిని అడ్డుకొని వారికి రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీంద్ర కుమార్, గోపాలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ది ప్రజలు నచ్చిన పరిపాలన

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ది ప్రజలు నచ్చిన పరిపాలన అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో నూతనంగా నిర్మించే పలు అభివృద్ధి పనులకు 13 చోట్ల శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల, పేద ప్రజల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ, వికలాంగులకు వితంతువులకు పెన్షన్లు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ,నూతన ప్రాజెక్టుల నిర్మాణము, దళిత బంధు ,బీసీ బంధు ,పేదలకు ఇండ్ల నిర్మాణము ,కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రేపు జరగబోయే 24 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.దసురునాయక్, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపిటిసి తిరుపతమ్మ కాశయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.రాంబాబు నాయక్, ఎలిమినేటి సాయి, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి శంకర్, బాలు నాయక్, వార్డు సభ్యులు కోడిదల వెంకటయ్య, జనార్దన్, దుర్గయ్య, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా సబ్సిడీ వస్తువులు ఇవ్వాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి


నల్లగొండలో...

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రేషన్ షాప్‌ల ద్వారా 14 రకాల సబ్సిడీ వస్తువులను అందివ్వాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని సతీష్ నగర్ కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు ప్రభుత్వ దృష్టిలో వుంచుకొని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులు సబ్సిడీ ద్వారా సరుకులు పేద ప్రజలకు ప్రభుత్వం అందించాలని కోరారు. పొద్దంతా పనిచేసిన చాలీచాలని కూలీ డబ్బులతో సరైన తిండి తినలేక పోతున్నారు. పేద ప్రజలు ధరలు పెరిగి పౌష్టికాహారం తినలేక రక్తహీనతకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి నూనె, గోధుమలు, పప్పు, చింతపండు, ఉప్పు, సబ్బులు తదితర 14 రకాల వస్తువులు కేరళలో ఇచ్చిన విధంగా తెలంగాణలో కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల పద్మ, భూతం అరుణకుమారి, రాములమ్మ, సైదమ్మ, శ్రీదేవి, లక్ష్మమ్మ, జయమ్మ, పార్వతమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కనగల్ మండలంలో....

కనగల్ మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి రేషన్ షాపులో 14 రకాల సరుకులు ఇవ్వాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎస్ కె సుల్తానా బేగం, కమిటీ సభ్యులు పాలకూరి సైదమ్మ, మలమ్మరాములమ్మ,అమిన,లింగమ్మ,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని 19వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం పంపిణి కార్యక్రమాన్ని టి పీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవిక, టౌన్ ఉపాధ్యక్షురాలు దీకొండ ధనమ్మ, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ టౌన్ అధ్యక్షుడు చనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, వంటెపాక నక్షత్, నర్సింగ్ మహేష్‌గౌడ్, మొహమ్మద్ జావీద్ పాషా, చనగోని నాగరాజు, పల్లపు ముత్యాలు, పట్టేటి వెంకటేష్, చెరుపల్లి సైదులు, రాపోలు నగేష్, పశుపతి పాల్గొన్నారు.

దరఖాస్తుల విచారణ చేసి అర్హులకు పట్టాలు జారీ చేయాలి

●కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రభుత్వ ఉత్తర్వు నెం.58, 59 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో నివాస స్థలాలను క్రమబద్ధీకరించేందుకు వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పరిష్కరించి అర్హులైన వారికి పట్టా లు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఆర్డిఓ లు, తహశిల్దార్ లతో జి .ఓ.నం.58,59 దరఖాస్తుల పరిష్కారం,ధరణి పెండింగ్ దరఖాస్తులు,గృహ లక్ష్మి దరఖాస్తుల వెరిఫికేషన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం సద్వినియోగపర్చుకొని పట్టాలు పొందేలా అవగాహనపర్చి చెల్లింపులు చేసేలా తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. 125 చ.గజం దాటిన వాటికి ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర ప్రకారం అతి తక్కువ ధరను నిర్ణయించి పట్టా అందించడం జరుగుతుందనే విషయాన్ని దరఖాస్తు దారునికి తెలియజేసి వెంటనే చెల్లింపులు చేసే విధంగా సంబంధిత మండల తహశీల్దార్లు,ఆర్డిఓ లను ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కలెక్టర్ తెలిపారు. రెగ్యులరైజ్ చేసుకోవడం ద్వారా తమ స్థలాలపై సంపూర్ణ హక్కు పొంది రిజిస్ట్రేషన్, బ్యాంకు రుణాలు పొందే అవకాశం వుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జి. ఓ,58,59 పెండింగ్ లో 2215 దరఖాస్తులు ఉన్నాయని, ప్రతి దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి చెల్లింపులు చేసేలా చూడాలన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు మండలాల వారీగా సమీక్షించారు. అన్నీ మాడ్యుల్ లో పెండింగ్ వున్న వాటిని పరిష్కారం చేయాలని అన్నారు.సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఇంటి పట్టాలు పంపిణీ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గృహలక్ష్మి కింద జిల్లాలో 78713 దరఖాస్తులు వచ్చాయని,ఇప్పటికే 59447 దరఖాస్తులు విచారణ చేసినట్లు,అర్హులైన వాటిని ఎంపిడిఓ లకు పంపి డాటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. జి.పి. భవనాలు నిర్మాణం,సబ్ సెంటర్ ల భవనాలు నిర్మాణం స్థల సమస్య వుంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజావాణి లో రెవెన్యూ శాఖ సంబంధించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రపంచానికి మార్గదర్శకంగా ఇండియా నిలిచింది

●ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన శాసనమండలి చైర్మన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జాబిల్లి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా అడుగుపెట్టిన శుభ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ప్రపంచంలో ఏ దేశం చేయని గొప్ప సాహసం చేసి , యావత్ దేశ కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన మేధావులను ఆయన అభినందించారు. ఇది మనందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో మేమే వృద్ధిలో ఉన్నాం అనుకునే అమెరికా, చైనా, రష్యాలకు సైతం సాధ్యం కాని ప్రయోగాన్ని విజయవంతం చేసి ప్రపంచానికే మార్గదర్శకంగా ఇండియా నిలిచిందని తెలిపారు. చంద్రాయన్ -3 ప్రయోగం విజయవంతం కావడానికి కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు, ప్రతి ఒక్కరికీ తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అభినందనలు,శు భాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు బుధవారం బీజేపీ నాయకులు యత్నించారు.ఎమ్మెల్యే కాంపు కార్యాలయం ముట్టడికి వెళ్తున్న బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో కొంతసేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓర్సు వేలంగిరాజు, కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన,చిలుకూరు మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మునగాల మండల అధ్యక్షుడు కృష్ణప్రసాద్, నాయకులు పుల్లారావు, లతీఫ్, శ్రీరామ్, శ్రీను, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట గవర్నమెంట్ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో చేరేందుకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.అనిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంసెట్ లో అర్హత కలిగిన అభ్యర్థులు 2023-24 విద్యా సంవత్సరానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటర్ సైన్స్ విభాగంలో ఉత్తీర్ణత సాధించి, ఎంసెట్ లో జనరల్ కేటగిరిలో 53,257వ ర్యాంకు, బిడబ్ల్యూ కేటగిరీలో 58,582వ ర్యాంకు, బీసీ, ఎస్సీ,ఎస్టీ కేటగిరిలో 63,908వ ర్యాంకులు వచ్చిన విద్యార్థులు నర్సింగ్ కోర్సులో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ఈనెల 31వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు https://tsparamed.tsche. in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వకు బీఎన్ రెడ్డి పేరు పెట్టాలి

నవతెలంగాణ-నాగారం

ఎస్సారెస్పీ రెండోదశ కాల్వకు ఈనెల 25న భీమిరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న డిమాండ్ చేశారు.బుధవారం నాగారం మండల పరిధిలోని ప్రగతి నగర్ ఎస్సారెస్పీ కాలువ భీంరెడ్డి నరసింహారెడ్డి ఘాటు వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,కృష్ణా గోదావరి నది జలాల సంధాన కర్త రాష్ట్ర ప్రతి అవార్డు గ్రహీత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును ఎస్సారెస్పీ కాల్వకు నామకరణం చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాయకులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, నల్లగొండ జిల్లా కార్యదర్శి సైదమ్మ రాష్ట్ర కమిటీ సభ్యులు గోపి, కాశీ, తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు నలుగురు రమేష్, వీరపాపయ్య, సుధీర్, వేముల పెద్దనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

27న బీజేపీ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 27 ఖమ్మంలో జరగనున్న బీజేపీ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర నాయకులు కడియం రామచంద్రయ్య పిలుపు నిచ్చారు.మండల కేంద్రంలో బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 27న ఖమ్మంలో జరిగే సన్నాహక సమావేశానికి భారతీయ జనతా పార్టీ కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్‌షా పాల్గొనున్నారని తెలిపారు.పార్టీ బలోపేతం సంబంధించిన విషయాలు చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, మండల నాయకులు బంగార్రాజు, కడియం సోమన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీటీసీ

నవ తెలంగాణ-మోత్కూరు

తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాదరి కిశోర్ కుమార్ ను మూడోసారి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కిశోర్ కుమార్ హ్యాట్రిక్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, నాయకులు అవిశెట్టి స్వామి, వెంకటనర్సు, నాగరాజు, నరేష్ తదితరులుపాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికీ కృషి

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా దివ్యాంగులకు చేయూత నిచ్చేందుకుగాను 3016 గా ఉన్న పెన్షన్ ను 4016 కు పెంచారని అన్నారు. బుధవారం స్థానిక విటి కాలనీ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో దివ్యాంగులకు పెంచిన ఆసరా పెన్షన్ ల మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పెంచిన ఆసరా పెన్షన్ ఉత్తర్వులను దివ్యాంగులకు అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ తో పాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేస్తూ అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ మందడి సైది రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్ , కమిషనర్ రమణాచారి, తిప్పర్తి ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, యంపిపి. నాగులవంచ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

25న యాదవ యుద్ధభేరి సభ

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 25న నాగోల్‌లోని శుభం కన్వెన్షన్‌లో నిర్వహించే యాదవ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు సుక్కల సత్యంయాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో యాదవుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు యాదవులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చినుకని మల్లేశ్‌యాదవ్, నల్ల పర్వతాలుయాదవ్, నల్ల గణేశ్, నోముల సైదులు, రాంమోహన్, నోముల శేషు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు కటకంశాంత్,స్థానిక సర్పంచ్ కళ్లెం శ్రీనివాసరెడ్డి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి క్లబ్, సంస్థలు స్వచ్ఛందంగా ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రేణుక,లైన్స్ క్లబ్ జిల్లా నాయకులు దాచేపల్లి ప్రకాష్,గోశిక కరుణాకర్,కోసనం రాం రెడ్డి,తిరందాసు జగన్,కాసుల వెంకటేశం,ఎండి అతహర్ పాషా,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌసనగర్‌లో మాయదారి పోరి జానపద పాట షూటింగ్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో బుధవారం మాయదారి పోరి డీజే జానపదం పాటలను చిత్రీకరించారు. దర్శకుడు మలయాళ సతీష్ మాట్లాడుతూ మాయదారి పోరి డీజే జానపద పాట ప్రేక్షకులను అలరిస్తుందని, యూట్యూబ్లో మాయదారిపూరి జానపద పాట వారి మోగిపోతుందని అని అనుకుంటున్నామని , సతీష్ స్టూడియోస్ యూట్యూబ్ ఛానల్ లో మీ ముందుకు వస్తుందని తెలిపారు. హీరో అరిగే నవీన్, హీరోయిన్స్ స్నైలీ మౌనిక మంచి డాన్స్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నటీనటులు పాల్గొన్నారు.

మల్లిఖార్జున స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

నవతెలంగాణ-చౌటుప్పల్

చంద్రయాన్-3 విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మల్లికార్జున హైస్కూల్ విద్యార్థులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగుల దుస్తులు ధరించి ఆల్ ది బెస్ట్ ఇస్రో పదాలు వచ్చేలా కూర్చొని ప్రదర్శన నిర్వహించారు. చంద్రయాన్ - 3కి విజయం చేకూరాలని ఆల్‌ది బెస్ట్ఇస్రో అంటూ నినాదాలు చేశారు. ఈ ప్రదర్శన చూపరులను అలరించింది.

ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని బతుకమ్మలతో నిరసన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట బతుకమ్మలతో రెండవ ఏఎన్ఎంలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పల్లె దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఆరు రోజులుగా 2వ ఏఎన్ఎం లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం ల పట్ల వివక్ష చూపటం అన్యాయమని ఆరోపించారు. గత16 నుండి 20.ఏళ్లగా రెండవ ఏఎన్ఎంలు నిర్విరామమంగా ఆరోగ్యవంతమైన సమాజం తయారు చేయడం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఐక్యంగా పోరాడితే ప్రభుత్వం దిగిరాక తప్పదు అన్నారు.ఆరోగ్య వంతమైన సమాజాన్ని తయారు చేస్తున్న ఏఎన్ఎం లను పట్టించుకోక పోవటం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ఉద్యోగాలని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో రెండవ ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి, జిల్లా కార్యదర్శి నర్సమ్మ, పద్మ, నాగమణి, వసంత, సుశీల, గీతరాని, భూదేవి, లత, సైదమ్మ రేణుక, సరిత, గాయత్రి, సత్యమ్మ, విజయసుధ, నిర్మల, పార్వతి, సులోచన, సాలమ్మగీత, నీలవేణి, జ్యోతి, శారద, పుష్ప, విజయలక్ష్మి, రజిత, రెహాన, నాగలక్ష్మి, వి.లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం

బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పిలుపుమేరకు బుధవారం బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. పోలీసులకు పార్టీ కార్యకర్తల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది .పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు .ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం 2014లో 2018లో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని, న్యాయమైన డిమాండ్లతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోకి ప్రయత్నించిన బిజెపి కార్యకర్తలను సీఐ నాగభూషణ్ రావు ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ ,అసెంబ్లీ కన్వీనర్ ఏ ఏటి కృష్ణ ,కళ్యాణ్ నాయక్, వినోద్ రాథోడ్ , గుండాల అంజయ్య ,పప్పు సైదులు, బొడిగె సాంబశివ గౌడ్, బహదూర్ సింగ్, శివర్ల రమేష్ , గాజుల మురళి ,జల్లా భాస్కర్ ,రెడ్డి శంకర్, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి రణరంగంగా మారింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి తన అనుచర గణంతో బిజెపి నాయకులు కార్యకర్తలపై దాడి చేయించడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. అనంతరం స్థానిక మెయిన్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పోలీసులు బిజెపి కార్యకర్తలను అరెస్టు చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చేపూరి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకల్ కౌన్సిలర్ మొగులయ్య నాయకులు గోలి ప్రభాకర్ అయితగోని అనిత వెంకన్న మహిళ నరసింహ పల్సర్ శ్రీనివాస్ గౌడ్ యానాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులను నియమించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో పోలీస్ స్టేషన్ సమీపంలో గల హైదరాబాద్ విజయవాడ హైవే, భువనగిరి రోడ్డుకు వెళ్లే మార్గం వద్ద ప్రజలు, వాహనదారులు దాటుతున్న సమయంలో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది చనిపోయిన విషయం, చాలామంది అంగవైకల్యం జరిగిన విషయాల గురించి గ్రామ ప్రజలకు తెలుసునని బుధవారం సిపిఐయం జిల్లా ఉపాధ్యక్షులు నారాబోయిన శ్రీనివాసులు అన్నారు. ఈ ప్రదేశంలో ట్రాఫిక్ పోలీసులను ఉంచి ట్రాఫిక్‌ని కంట్రోల్ చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కి ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

చంద్రయాన్-3 సక్సెస్ పట్ల హర్షం

నవతెలంగాణ-దామరచర్ల

చంద్రయాన్ త్రి విజయవంతం కావడం పట్ల సిపిఎం మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ చంద్రయాన్ త్రి ప్రయోగం విజయవంతం కావడానికి కృషి చేసిన శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దశరథను బుధవారం వివిధ ప్రజా సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పని చేసే ప్రభుత్వ అధికారులకు చిట్యాల మండల ప్రజలు ఆదరించి అభిమానిస్తారని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, జిల్లా నాయకులు లడే రాములు, కేవీపీఎస్ మండల నాయకులు బొడ్డు బాబురావు తదితరులు తహశీల్దార్‌కు శాలువా కప్పి సత్కరించారు.

దేశ ఖ్యాతిని పెంపొందిస్తున్న శాస్త్రజ్ఞులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చంద్రునిపై చంద్రయాన్ 3 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పట్టణానికి చెందిన ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థులు చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేయడానికి మన శాస్త్రజ్ఞులు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీల సత్యనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయ బృందం నమ్ముల ఆనందా కుమార్, యాకారి యాదయ్య, కన్నయ్య, శమీ మున్నేసా బేగం, ఎస్.జ్యోతి, పోలేపల్లి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

- విషయంలో ఎలాంటి వెనుకడుగు లేదు
- వాళ్లు కాదు నేనే లోకల్
- బీసీ నినాదంతో ప్రజల్లోకి
- విలేకరుల సమావేశంలో పిల్లి రామరాజుయాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ అసెంబ్లీ స్థానం నుంచి బీఆర్ఎస్ రెబల్‌గా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని, ఈ విషయంలో ఎలాంటి వెనకడుగు వేసేది లేదని బీఆర్ఎస్ నేత నల్లగొండ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన తన మద్దతు దారులు, ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వారి అభిప్రాయం తీసుకున్నానని, వారి అభిప్రాయం మేరకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని, ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా గెలుస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని, సీఎం కేసీఆర్‌తో కొనసాగుతూనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఇందులో గందరగోళం అవసరం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో నుంచి ఇప్పటిదాకా గెలిచిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గానీ, కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిగానీ స్థానికులు కాదన్నారు. తాను బీసీ సామాజిక వర్గం వ్యక్తిగా స్థానికుడనని ఇదే నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నాను.

రానున్న ఎన్నికల్లో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారిగా స్థానిక బీసీ అభ్యర్థిగా బరిలో ఉండబోతున్న తనను గెలిపించడం ద్వారా నియోజకవర్గ రాజకీయాల్లో, నాయకత్వం లో మార్పు తీసుకొచ్చేందుకు ప్రజలు సహకరించాలన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళలకు అందించే ఆసరా పింఛన్లను నేటి నుండి ఆగస్టు 29 వ తేదీ వరకు సంబంధిత తపాల శాఖ ద్వారా పంపిణీ చేయనున్నట్లు డిఆర్డిఓ. పిడి. కాలిందిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్దారులు సూచించిన తేదీలోగా పింఛన్లను పొందాలని తెలిపారు.

బోగస్ 'రియల్' కంపెనీతో బురిడీ

బట్టబయలు చేసిన పోలీసులు రూ.1.36 కోట్ల రికవరీ



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వెంచర్ లేదు.. భూమి లేదు.. కంపెనీనే లేదు.. కానీ రంగురంగుల బ్రోచర్లతో బోగస్ కంపెనీ పేరుతో ప్రచారం చేసి.. కార్పొరేట్ స్థాయిలో కార్యాలయం పెట్టుకుని.. పదుల సంఖ్యలో ఏజెంట్లు.. సింగిల్ ఇన్వెస్ట్‌మెంట్ పెట్టండి. ఏడాదిలోనే డబుల్ ప్రాఫిట్ పొందండి అంటూ ఆశ చూపి.. జనం నుంచి రూ.కోట్లు నొక్కేసిన నిందితులను నల్లగొండ ఎస్పీ అపూర్వరావు నేతృత్వంలో జిల్లా పోలీసు టీమ్ పట్టుకుంది. రియల్ వ్యాపారం మాటున 144 మందిని మోసగించి రూ. 4.50 కోట్లకు టోకరా పెట్టిన నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ. 1,36,38,000 రికవరీ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో బుధవారం ఎస్పీ అపూర్వరావు విలేకర్లకు వివరాలు వెల్లడించారు.

హైదరాబాద్‌లోని ఓంకార్‌నగర్‌కు చెందిన మామిళ్ల గిరిప్రసాద్(34), బైరామల్‌గూడ పిండి నారాయణరెడ్డి కాలనీకి చెందిన బొడ్డు వెంకటేశ్(23) స్నేహితులు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. ఇతరులు చేసిన వెంచర్లలో ప్లాట్లు అమ్మిస్తామని చెప్పి, యాజమానుల దగ్గర నుంచి సదరు లేఔట్ కాపీలను తీసుకున్నారు. ఏడాది కిందట బైరామల్‌గూడలో గోల్డెన్ ఈగల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ పేరుతో బోగస్ రియల్ ఎస్టేట్ కంపెనీని ప్రారంభించారు. ఆ కంపెనీ పేరు మీద బ్రోచర్లు తయారు చేయించి సువర్ణావకాశం అంటూ కొత్త స్కీమ్‌కు ప్లాన్ చేశారు. రూ.10 లక్షలు పెట్టి ఒక ప్లాట్ కొనండి.. ఏడాది తర్వాత ప్లాట్ తిరిగిచ్చి రూ.20 లక్షలు తీసుకెళ్లండి అంటూ పెద్దఎత్తున ప్రచారం చేశారు. అలా కొందరి నుంచి సొమ్ము చేసుకున్నారు.

కంపెనీ పేరు.. మకాం మార్చి..

కొన్నాళ్లకు అదే పేరుతో అప్పటికే రియల్ ఎస్టేట్ కంపెనీ ఉందనే విషయం తెలుసుకుని సదరు వ్యాపారులు ఓంకార్‌నగర్‌కు మకాం మార్చారు. అక్కడ ఐదు దుకాణాలను అద్దెకు తీసుకుని కార్పొరేట్ కార్యాలయం తరహాలో 'గౌతమ్స్ ఈగల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రయివేటు లిమిటెడ్ పేరుతో ఆఫీసు ఓపెన్ చేశారు. ఈ కార్యాలయంలో నమ్మకంగా పనిచేసేందుకు నానక్‌నగర్‌కు చెందిన బర్ల శేఖర్‌ను నియమించుకున్నారు. ప్రతి కస్టమర్ నుంచి వచ్చే డబ్బుల్లో 0.8 శాతం శేఖర్‌కు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆఫీసు వ్యవహారాలన్నింటినీ బర్ల శేఖర్, బొడ్డు వెంకటేశ్ చక్కబెట్టేవారు. గౌతమ్స్ ఈగల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రయివేటు లిమిటెడ్ పేరుతో పాంప్లేట్స్, బ్రోచర్లు, బుక్‌లెట్స్, నోట్ బుక్స్ ప్రింట్ చేయించి పెద్దఎత్తున మార్కెటింగ్ చేశారు. "రూ.లక్ష నుంచి రూ.కోటి వరకు మా వెంచర్‌లో ఇన్వెస్ట్ చేయండి. ఏడాదిలోనే డబుల్ అమౌంట్ తీసుకెళ్లండి" అంటూ ప్రచారం చేశారు. దీన్ని నమ్మించేందుకు వీలుగా ముందుగానే ప్లాట్ అగ్రిమెంట్ కాగితాలతోపాటు పోస్ట్ డేటెడ్ చెక్కులు ఇచ్చి కస్టమర్లను బురిడీ కొట్టించారు. దీనికితోడు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో ఓంకార్ నగర్‌కు చెందిన మామిళ్ల గిరిప్రసాద్ పేరుతోపాటు సదరు కంపెనీ పేరుపై భూమి ఉన్నట్టు, వెంచర్ లేఔట్ కాపీలను చైతన్యపురిలో తయారు చేయించారు.

30 శాతం కమీషన్ పేరుతో ఎర..

మామిళ్ల గిరిప్రసాద్, బొడ్డు వెంకటేష్ కలిసి తమకు అప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పరిచయం ఉన్న బట్టపల్లి గ్రామానికి చెందిన మాదగోని వెంకటేశ్ గౌడ్‌ను కలిశారు. "మా గౌతమ్స్ ఈగల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలో ఎవరైనా తెలిసిన వారు ఉంటే పెట్టుబడి పెట్టించండి. అందుకు ప్రతిఫలంగా 30 శాతం కమీషన్ ఇస్తామని" ఆయనకు ఆశ చూపారు. అలా మాదగోని వెంకటేశ్‌గౌడ్‌ను వారి వద్దే ఏజెంటుగా నియమించుకున్నారు. అతనిపాటు బర్ల శేఖర్ సైతం తనకు తెలిసిన వారితో బోగస్ కంపెనీలో పెట్టుబడి పెట్టించి 30 శాతం కమీషన్ తీసుకున్నారు. కస్టమర్లను తీసుకొచ్చిన వారికి కూడా 30 శాతం కమీషన్ ఇస్తామని చెప్పడంతో మాదగోని వెంకటేశ్‌గౌడ్ తన కింద కొంతమందిని ఏజెంట్లుగా పెట్టుకున్నారు. అలా వెంకటేశ్‌గౌడ్ కస్టమర్లను పెద్దఎత్తున మోసం చేసి ప్లాట్లను కొనుగోలు చేయించారు. వీరితోపాటు మర్రిగూడకు చెందిన సుధాకర్, చెరుకు శ్రీరాములు, బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పచ్చిపాల గణేశ్, సురిగి రమేశ్ సైతం కస్టమర్లను మోసగించారు.

నమ్మించేందుకు బాండ్ పేపర్లు.. పోస్ట్ డేటెడ్ చెక్కులు..

తమ కంపెనీలో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు వచ్చిన కస్టమర్లకు ఎలాంటి అనుమానం రాకుండా మామిళ్ల గిరిప్రసాద్, బొడ్డు వెంకటేశ్, గిరిప్రసాద్ కంపెనీ పేరు మీద ఇన్వెస్టర్లు అందరినీ పిలిచి పార్టీ పెట్టారు. 'మా కంపెనీ మంచి లాభాలు ఇస్తుంది..' అని చెప్పి కొంత మంది తమకు కావాల్సిన వాళ్లకి డబ్బులు పంచినట్టు నమ్మించి బాండ్ పేపర్లు రాసివ్వడంతో పాటు ప్రామిసరీ నోట్లు, పోస్ట్ డేటెడ్ చెక్కులపై సంతకాలు పెట్టి ఇచ్చేవారు. అలావచ్చిన డబ్బుల్లో 30 శాతం ఏజెంట్ కమీషన్ పోగా, మిగిలిన దాంట్లో 40 శాతం జల్సాలు, సినిమా షూటింగ్‌లకు మామిళ్ల గిరిప్రసాద్, బొడ్డు వెంకటేశ్ ఖర్చు చేసేవారు. మరో 30 శాతం డబ్బును మాత్రం ఎవరైనా కస్టమర్లు వచ్చి మా డబ్బు వెనక్కి ఇవ్వాలని గొడవ చేస్తే ఇచ్చేందుకు వీలుగా ఆఫీసులోనే దాచిపెట్టారు. ఇప్పటివరకు ఈ మాయగాళ్లు 144 మందిని మోసం చేసి రూ.4.50 కోట్లు స్వాహా చేశారు. ఇదిలావుంటే.. ఆగస్టు 6న అన్నపూర్ణ స్టూడియోలో గౌతమ్స్ ఈగల్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రయివేటు లిమిటెడ్ ప్రొడక్షన్ నంబర్ 1 పేరు మీద సినిమా షూటింగ్ ప్రారంభించారు. ఒకవేళ బాధితులంతా వచ్చి డబ్బులు ఇవ్వాలని బలవంతం చేస్తే ఐపీ పెట్టి పరారయ్యేందుకు నిందితులు మామిళ్ల గిరిప్రసాద్, బొడ్డు వెంకటేశ్ పథకం వేయగా.. పోలీసులు గుర్తించి పట్టుకున్నారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు..

కె.అపూర్వరావు (నల్లగొండ ఎస్పీ)

అక్రమాలకు పాల్పడితే ఎవ్వరినీ విడిచిపెట్టబోం. సువర్ణావకాశమంటూ అమాయక ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా మా దృష్టికి తీసుకురావాలి. రియల్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-దేవరకొండ

నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై విద్యార్థులు పోరాటం లో రావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల మహాసభ లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయడానికి విద్యార్థులు స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తితో పోరాడాలన్నారు. నేడు దేశంలో ఎవరికి స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. రాజ్యాంగం పై దాడి చేస్తుందని, రాజ్యాంగ హక్కులు కాలరాస్తూ నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగానికి భిన్నంగా ఈ నూతన విద్యా విధానం ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు పై ఆధారపడి ఉందన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని 12 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, కె.వెంకటేష్, రాజేష్, సుస్మిత, అక్షిత, నాగరాణి, రమణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన తప్పదు

- ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ఎస్పీ అపూర్వరావు హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 10 మందిని బుధవారం కోర్టులో హాజరుపరచగా రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ కే.శిరీష నల్లగొండ పట్టణానికి చెందిన లోడంగి సతీష్ తండ్రి లింగయ్యకు ఒక రోజు జైలు 2000 జరిమానా విధించినట్టు తెలిపారు. మిగిలిన 9 మంది వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. మొత్తం 10 మందికిగాను 13,500 రూపాయల జరిమాన విధించారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించిన సరియైన పత్రాలను తమ వెంట ఉంచుకోవాలి అని పేర్కొన్నారు.నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడపరాదని, ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

మురుగునీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రణాళికలు రూపొందించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కాలనీ నుండి రాజీవ్‌పార్క్‌కు వస్తున్న మురుగు నీటికి అడ్డుకట్ట వేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి సంబంధిత ఇంజనీర్లకు సూచించారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని 31 వ వార్డులో గల రాజీవ్ పార్క్‌లో డ్రెయిన్ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలనీల నుండి పార్కులోకి మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. యూజీడీ ఇంజనీర్లు మురుగునీరు డ్రైన్ లో కలిపే అవకాశం ఉన్నట్లయితే వెంటనే డ్రైన్లో కలిపే ఏర్పాట్లు చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి పార్క్ ప్రాంతాలు పరిశుభ్రంగా చేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత వార్డ్ కౌన్సిలర్ హయ్యోం బేగ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మూసా అహ్మద్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ దిలీప్, ఏసిపినాగిరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.